

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162



ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 299 | ఆదివారం 08 - నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,

ఈ-20కాదు 420

ఇంధన సంస్థలు ప్రజలను మోసం చేస్తున్నాయి: రాహుల్ గాంధీ



పెట్రోల్‌లో పరిమితికి మించి ఇథనాల్ కలుపుతున్నారని
ఆయిల్ కంపెనీలపై రాహుల్ ఆరోపణ
కర్ణాటక ప్రభుత్వ ల్యాబ్ టెస్టుల్లో 31శాతం వరకు
ఇథనాల్ ఉన్నట్లు వెల్లడైందని వ్యాఖ్య 2లో
తమపై వచ్చిన ఆరోపణలను పూర్తిగా ఖండించిన
ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ సంస్థలు
ఈ వివాదంతో వాహనాల మైలేజీ, ఇంజిన్ల భద్రతపై
వినియోగదారుల్లో పెరిగిన ఆందోళన

దేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్‌లో ప్రభుత్వం నిర్దేశించిన 20 శాతం పరిమితికి మించి ఇథనాల్ కలుపుతూ ప్రజలను మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సంచలన

మురసు తుఫాన్ నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష..

ఈ నెల 9లోగా పంట నష్టం అంచనాలు పూర్తి
ఉద్యాన పంటల నష్టం అంచనాలు 92 శాతం పూర్తి
తుపాను ప్రభావిత 1,825 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు
ఇప్పటివరకు 3.82 లక్షల కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ
రైతుబజార్లలో కిలో ఉల్లిపాయలు రూ.35కే విక్రయం
రేషన్ దుకాణాల్లో తక్కువ ధరలకు పామాయిల్, కందిపప్పు, గోధుమ పిండి 2లో



ముసురు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ తదితర శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తుపాను బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ, తక్షణ ఆర్థిక సాయం అందించే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పంట నష్టం అంచనాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దెబ్బతిన్న ఉద్యాన పంటలకు సంబంధించి 92 శాతం నష్టం అంచనాలు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. వ్యవసాయ పంటల నష్టాల అంచనా ఈ నెల 9వ తేదీ నాటికి పూర్తవుతుందని తెలిపారు. గతంలో వచ్చిన అర్నబ్ తుపాను కారణంగా సుమారు 30 వేల విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని, అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. ముసురు తుపాను ప్రభావిత 1,825 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టగా.. ఇప్పటివరకు 7,850 దెబ్బతిన్న స్తంభాలను బాగు చేసినట్లు తెలిపారు.తుపాను బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ కొనసాగుతోందని పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్పారు. ఇప్పటివరకు 3.82 లక్షల కుటుంబాలకు సరకులు అందించినట్లు వెల్లడించారు. ఆదివారం నాటికి పంపిణీని పూర్తిచేస్తామని సీఎంకు తెలిపారు. మరోవైపు బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర సరకుల ధరలను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపైనా చంద్రబాబు ఆరా తీశారు. ఉల్లిపాయలు, బియ్యం, పామాయిల్, గోధుమ పిండి, కందిపప్పు ధరలు సామాన్యులకు

ప్రాజెక్టుల్లో నీళ్లన్నీ తాగేందుకే.

రైతులకు సీఎం రేవంత్ కీలక హెచ్చరిక!



- సంక్రాంతి తర్వాత అన్ని జిల్లాల్లో పర్యటిస్తానన్న సీఎం రేవంత్
- ఎల్‌నినోతో వర్షాభావ పరిస్థితులుంటాయని ప్రజలకు అప్రమత్తం
- ప్రాజెక్టుల్లోని నీళ్లు తాగునీటికే సరిపోతాయని స్పష్టీకరణ 2లో
- రైతులు ఆరుతడి పంటలే సాగు చేయాలని సూచన
- గడ్డం పెంచుకున్నంత మాత్రాన తనలా మారలేరంటూ కేటీఆర్‌పై విమర్శలు

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీళ్లు తాగునీటి అవసరాలకే సరిపోతాయని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, రైతులు ఆరుతడి పంటలే సాగు చేయాలని సూచించారు. ఎల్‌నినోపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందరం కలిసికట్టుగా పరిస్థితులను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు.

అయోధ్యలో దీపోత్సవం

సరయూ తీరంలో 30 లక్షల దీపాల వెలుగులు! 2లో



ఎమర్జెన్సీపై ఇన్నాళ్లకు కీలక వ్యాఖ్యలు..

ఎమర్జెన్సీ అకృత్యాలపై ఇందిర క్షమాపణలు చెప్పారని సోనియా వెల్లడి
సంజయ్ ఒక్కడినే బాధ్యుడిగా చూడకూడదని వ్యాఖ్య
ఇందిరపై సీనియర్ నేతల ఒత్తిడి ఉండేదని వెల్లడి 2లో
రాజీవ్ ప్రజల ఫిర్యాదులను తల్లి దృష్టికి తీసుకెళ్లేవారని వివరణ
1977 మార్చిలో ఇందిరే ఎన్నికలకు పిలుపునిచ్చారని వ్యాఖ్య



మూడేళ్ల కష్టం ప్రజల కోసమా.. కమిషన్ల కోసమా?

- కొడంగల్ సభలో సీఎం వ్యాఖ్యలకు హరీశ్‌రావు కౌంటర్.. 2లో
- గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రస్తావన
- 24 గంటల కరెంటు ఏమైంది.. రైతులకు యూరియా కష్టాలు ఎందుకు?
- మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టారని విమర్శలు..
- సిద్దిపేటలో ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీ పనులు నిలిపివేశారని ఆరోపణ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ సభలో చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. కొడంగల్ అభివృద్ధికి కేసీఆర్, హరీశ్‌రావు ఏం చేశారంటూ సీఎం ప్రశ్నించడంపై ఆయన కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొడంగల్‌లో రెండు 50 పడకల ఆసుపత్రులు, ఫైర్ స్టేషన్, గోదాములు నిర్మించామని, తండాలకు బీటీ రోడ్లు వేశామని పేర్కొన్నారు. మిషన్ కాకతీయ కింద చెరువులను అభివృద్ధి చేశామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మూడేళ్లుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా కష్టపడ్డానని చెప్పుకోవడంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. ఆ కష్టం ప్రజలకు సేవ

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి



అమరావతి, హైదరాబాద్, నవంబరు 7 తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఇరువురు నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి హౌస్ అరెస్ట్

ఏపీలో కొనసాగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు
అవాంఛనీయ ఘటనల నివారణకు పోలీసుల భారీ బందోబస్తు
కర్నూలులో వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి హౌస్ అరెస్ట్
నందికొట్కూరు కౌంటింగ్ కేంద్రానికి వెళ్తుండగా గృహ నిర్బంధం

2లో



ఇది సుపరిపాలనకు నిదర్శనం..

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఫలితాలపై మంత్రి లోకేశ్

గెలుపొందిన వారు ప్రజాసేవకు పునరంకితం కావాలని పిలుపు 2లో
రాగద్వేషాలకు అతీతంగా పాలన అందించాలని సూచన
ఏపీని దేశంలోనే నంబర్ వన్‌గా నిలుపుతామని ధీమా



ఆంధ్రప్రదేశ్‌లో తాజాగా జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఈ ఎన్నికల్లో కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) సాధించిన విజయం, తమ ప్రభుత్వ సుపరిపాలనకు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని ఆయన అభివర్ణించారు.ఈ విజయంపై లోకేశ్ మాట్లాడుతూ.. “నగరాలు, పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ప్రజలందరూ కూటమికి మద్దతుగా నిలిచారు. ఈ గెలుపు కూటమి పార్టీల మధ్య ఉన్న సమన్వయానికి, నాయకులు, కార్యకర్తల సమష్టి కృషికి నిదర్శనం“ అని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు పట్టం కట్టారని ఆయన స్పష్టం చేశారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం



‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ వేడుకల్లో మంత్రి జూపల్లి
గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు రెండో విడత ఇళ్ల 2లో
మంజూరు పత్రాల అందజేత కొల్లాపూర్,

ఎమర్జెన్సీపై ఇన్నాళ్లకు కీలక వ్యాఖ్యలు..

ఎమర్జెన్సీ సమయంలో జరిగిన అకృత్యాలపై మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తర్వాతి కాలంలో పశ్చాత్తాపం వ్యక్తం చేశారని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తెలిపారు. ఆ ఘటనలకు బహిరంగంగా క్షమాపణలు కూడా చెప్పారని వెల్లడించారు. ఎమర్జెన్సీకి సంజయ్‌గాంధీ ఒక్కరినే బాధ్యుడిగా చూడకూడదని స్పష్టం చేశారు.'ది హిందూ' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సోనియా ఈ విషయాలు వెల్లడించారు. ఎమర్జెన్సీ అనగానే ప్రజలకు సంజయ్‌గాంధీ గుర్తుకొస్తారని అన్నారు. కానీ అప్పట్లో ఇందిరాగాంధీపై సీనియర్ నేతల నుంచి కూడా ఒత్తిడి ఉండేదని చెప్పారు. ఆమె చుట్టూ భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేసినవారిలో రాజీవ్‌గాంధీ కూడా ఉన్నారని తెలిపారు. ప్రజలు చెప్పిన సమస్యలు, ఫిర్యాదులను రాజీవ్ తన తల్లి దృష్టికి తీసుకెళ్లేవారని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్య హక్కులు నిలిపివేశారని సోనియా అంగీకరించారు. హేబియస్ కార్పస్ హక్కును కూడా రద్దు చేశారని చెప్పారు. అయితే అప్పటి పరిస్థితులు ఇందిరాగాంధీని తీవ్ర ఒత్తిడికి గురిచేశాయని వివరించారు. హింసాత్మక ఆందోళనలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా రవాణా వ్యవస్థపై దాడులు జరిగాయని గుర్తుచేశారు. ప్రభుత్వ అధికారులు, సాయుధ దళాలు ఆదేశాలను ధిక్కరించాలన్న పిలుపులు కూడా వచ్చాయని తెలిపారు.తర్వాత పరిస్థితులను అర్థం చేసుకున్న ఇందిరాగాంధీనే 1977 మార్చిలో ఎన్నికలకు పిలుపునిచ్చారని సోనియా గుర్తుచేశారు. నవంబరు 10న సోనియా రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ ఇంటర్వ్యూను రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పంచుకున్నారు. ప్రజా జీవితంలో ఆరు దశాబ్దాలు గడిచినా తన తల్లి వ్యక్తిత్వం మారలేదని, ఆమె తన తల్లి కావడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.

వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి హౌస్ అరెస్ట్

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ముందుజాగ్రత్త చర్యగా కర్నూలు జిల్లాకు చెందిన వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు.నందికొట్కూరులోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రానికి వెళ్లేందుకు సిద్ధార్థ్ రెడ్డి తన ఇంటి నుంచి బయలుదేరారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు భారీగా ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. ఆయన బయటకు రాగానే అడ్డుకుని, హౌస్ అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆయన ఇంటి వద్ద స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిషత్ ఎన్నికల పోలింగ్ జరిగిన రోజున కూడా శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని గృహ నిర్బంధం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు కౌంటింగ్ సందర్భంగా కూడా ఎలాంటి ఘర్షణలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, కీలక నేతలను కౌంటింగ్ కేంద్రాల వద్దకు రాకుండా కట్టడి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్తతలు మినహా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగానే సాగుతోంది.

కానిస్టేబుల్ కిరాతకం.. భార్యను చంపి.. గోదావరిలో పడేసి..

భార్యను హత్య చేసిన ఓ ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) కానిస్టేబుల్.. మృతదేహాన్ని మూటలో కట్టి ద్విచక్రవాహనంపై తీసుకెళ్లి గోదావరిలో పడేశాడు. ఈ ఘటనలో అతడికి తండ్రి కూడా సహకరించాడు. పోలీసుల విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. నదిలో గాలింపు చేపట్టిన పోలీసులు మృతదేహాన్ని వెలికితీశారు. నిందితుడి తండ్రిని ఇంకా అరెస్టు చేయాల్సి ఉంది.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ బి. రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం పట్టణంలోని గొల్లగూడెంలో అద్దె ఇంట్లో నివసిస్తున్న బోడా నరేందర్ (ఏఆర్‌పీసీ–623) నవంబర్ 3 రాత్రి భార్య భవానీ (29)ని గొంతు నులిమి హత్య చేశాడు. చేతులతోపాటు స్కార్ఫ్ ఉపయోగించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.అనంతరం మృతదేహాన్ని గోళియా తండాలోని తన స్వగ్రామానికి తీసుకెళ్లాడు. తండ్రి బోడా హరిలాల్ సాయంతో వ్యవసాయ పొలంలో దాచిపెట్టాడు. నవంబర్ 4 రాత్రి 11 గంటల సమయంలో ఇద్దరూ కలిసి మృతదేహాన్ని ద్విచక్రవాహనంపై భద్రాచలానికి తీసుకెళ్లారు. జాతీయ రహదారి–30 మీదుగా సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణించి గోదావరి వంతెన వద్దకు చేరుకున్నారు. అక్కడ మృతదేహాన్ని నదిలో పడేసి ఆధారాలు మాయం చేసేందుకు ప్రయత్నించారు.భవానీ కనిపించడం లేదంటూ ఆమె సోదరి గుండారపు స్వరూప నవంబర్ 6న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదైంది. అదే రోజు నరేందర్ పోలీసులను సంప్రదించి భార్యను హత్య చేసినట్లు అంగీకరించాడు. దీంతో పోలీసులు గోదావరిలో గాలింపు చేపట్టి శుక్రవారం రాత్రి భవానీ మృతదేహాన్ని గుర్తించారు. దాన్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి శనివారం పోస్టుమార్టం నిర్వహించారు. నరేందర్‌ను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అతడి తండ్రి హరిలాల్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

భవానీ, నరేందర్‌కు మూడేళ్ల క్రితం ఫేస్‌బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. కొంతకాలం సహజీవనం చేసిన వీరు 2025 ఏప్రిల్‌లో భద్రాద్రి ఆలయంలో వివాహం చేసుకున్నారు. అయితే భవానీని పెళ్లి చేసుకోవడాన్ని నరేందర్ కుటుంబ సభ్యులు వ్యతిరేకించడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవని సమాచారం.

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల జీవితాల్లో భరోసా నింపుతోందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కోడేరు మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారు ఆది బక్కమ్మ ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. వారికి నూతన వస్త్రాలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సొంతింటిలో దీపావళి జరుపుకుంటున్న లబ్ధిదారుల ఆనందంలో పాలుపంచుకున్నారు. అనంతరం గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన పత్రాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 2.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని వివరించారు. మరో 1.90 లక్షల ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.40 వేల కోట్ల వ్యయంతో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తూ పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటిని సమకూర్చడం ద్వారా వారి జీవితాల్లో స్థిరత్వం, భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, నాగర్‌కర్నూల్ జిల్లా హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, వనపర్తి జిల్లా హౌసింగ్ పీడీ విఠోభా తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు కూటమి పార్టీ ఎంపీటీసీ ఘన విజయం - ఈ విజయం కార్యకర్తలకు అంకితం

సంక్షేమ, అభివృద్ధి ఫలాలే ఇంతటి విజయానికి కారణం - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

ఏలూరు బ్యూరో చీఫ్ నవంబర్ 7 నంది పత్రిక: నూజివీడు పట్టణంలో మంత్రివర్యులు స్వగృహంలో కూటమి పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా అభ్యర్థులు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని కలిసి పూలదండలు వేసి కృతజ్ఞతలు తెలిపారు. వారందరికీ మంత్రి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. స్థానిక ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి విజయానికి అందరూ కలిసి సమన్వయంతో అహర్నిశలు శ్రమించిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ మంత్రి కొలుసు పార్థసారధి అభినందనలు తెలిపి, రానున్న పంచాయతీ ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుదామని, అభివృద్ధిని సాధిద్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ, నూజివీడు నియోజకవర్గ కూటమి ఎంపీటీసీ ల ఇంతటి ఘన విజయానికి కారణం కార్యకర్తల పట్టుదల, కృషి అని, ఇది కూటమి కుటుంబ సభ్యులందరి విజయం అని అభివర్ణించారు. నా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి ఫలితం ఇది అన్నారు. చెప్పిందే చేశాం, గనుక ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివందనం తెలుపుతున్నామని మంత్రి తెలిపారు.అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇది కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలు ఇచ్చిన తిరుగులేని తీర్పు అని, ముమ్మాటికీ ప్రజావిజయమని మంత్రి స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికకాబడిన అభ్యర్థులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, అభివృద్ధికి సంక్షేమానికి సమిష్టిగా అడుగులు వేద్దామని మంత్రి కొలుసు పార్థసారధి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ అగ్రిమిషన్ వైస్–చైర్మన్, నియోజకవర్గ పరిశీలకులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూటమి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, గెలుపొందిన అభ్యర్థులు ఎస్. రామారావు, తోట ప్రభాకర్, యణమందల నాని, తగరపు బుజ్జి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మురసు తుఫాన్ నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష..

అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతుబజార్ల ద్వారా కిలో ఉల్లిపాయలను రూ.35కే విక్రయిస్తున్నామని అధికారులు తెలిపారు. ఇందుకోసం 8 వేల క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెట్‌లోకి తీసుకొచ్చినట్లు వివరించారు.బియ్యం ధరల నియంత్రణకు మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులతో చర్చలు జరిపినట్లు అధికారులు చెప్పారు. బహిరంగ మార్కెట్‌లో బీపీటీ సోనా, సాంబ, కేఎన్ఎం రకాల బియ్యాన్ని కిలో రూ.66కు, హెచ్ఎంటీ, ఆర్ఎన్ఆర్ రకాలను రూ.76కు, జై శ్రీరామ్ రకాన్ని రూ.82కు, సాధారణ రకం బియ్యాన్ని రూ.47కు విక్రయించేందుకు వ్యాపారులు అంగీకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన 204 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ధరణి బ్రాండ్ బియ్యాన్ని రైతుబజార్లలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.70 పలుకుతున్న బియ్యాన్ని రైతుబజార్లలో రూ.50కే విక్రయిస్తున్నామని చెప్పారు. బీపీటీ రకం బియ్యాన్ని కిలో రూ.49కు అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 150 కౌంటర్ల ద్వారా 27,430 క్వింటాళ్ల బియ్యాన్ని విక్రయించగా.. 1.03 లక్షల కుటుంబాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా లీటరు పామాయిల్ రూ.125కు, కిలో కందిపప్పు రూ.100కు, గోధుమ పిండి రూ.25కు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇది సుపరిపాలనకు నిదర్శనం.. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఫలితాలపై మంత్రి లోకేశ్

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు లోకేశ్ పలు కీలక సూచనలు చేశారు. విజయం లభించిందన్న అహంకారానికి తావులేకుండా, ప్రజాసేవకే పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఎలాంటి రాగద్వేషాలకు, వివక్షకు ఆస్కారం లేకుండా పాలన అందించాలని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి, ప్రజా సంక్షేమ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజలకు, కూటమి నేతలకు మరియు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ-20కాదు 420

ఆరోపణలు చేశారు. కర్ణాటక ప్రభుత్వం నిర్వహించిన ల్యాబొరేటరీ పరీక్షల ఫలితాలను ఉటంకిస్తూ ఆయన శనివారం ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈ20 కాస్తా 420గా మారింది ప్రజల కార్ల నుంచి పెట్రోల్ దొంగిలిస్తున్నారు!" అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తీవ్రస్థాయిలో విమర్శించారు. చమురు సంస్థల టెస్టింగ్ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆయన ప్రశ్నించారు.కర్ణాటక ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి రిజ్వాన్ అర్షద్ విడుదల చేసిన వివరాల ప్రకారం, రాష్ట్రంలోని ఏడు జిల్లాల నుంచి సేకరించిన 14 పెట్రోల్ శాంపిల్స్‌ను ప్రభుత్వ గుర్తింపు పొందిన ల్యాబ్‌లో పరీక్షించగా, 11 శాంపిల్స్‌లో ఇథనాల్ శాతం 20కి మించి ఉన్నట్లు తేలింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) శాంపిల్‌లో 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) శాంపిల్‌లో 30.5 శాతం ఇథనాల్ ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), నయారా ఎనర్జీ, షెల్ వంటి సంస్థల నుంచి సేకరించిన ఇతర శాంపిల్స్‌లో ఇథనాల్ శాతం 25.5 నుంచి 26.5 మధ్య ఉన్నట్లు తేలింది. బెంగళూరు, కోలార్, చిక్కబళ్లాపుర, బెంగళూరు గ్రామీణ, రామనగర, మంగళూరు, తుమకూరు జిల్లాల్లో ఈ శాంపిల్స్‌ను సేకరించారు. అధిక మోతాదులో ఇథనాల్ కలపడం వల్ల వాహనదారుల మైలేజీ తగ్గడమే కాకుండా ఇంజిన్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని మంత్రి రిజ్వాన్ అర్షద్ ఆందోళన వ్యక్తం చేశారు. మొదట ఈ శాంపిల్స్‌ను ఆయిల్ కంపెనీల ల్యాబ్‌లకు పంపగా, వారు ఇథనాల్ శాతం వివరాలు వెల్లడించలేదని, అందుకే స్వతంత్ర ల్యాబ్‌లో పరీక్షలు చేయించాల్సి వచ్చిందని ఆయన వివరించారు.

ఆరోపణలను ఖండించిన చమురు సంస్థలుఅయితే, కర్ణాటక ప్రభుత్వం, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ సహా అన్ని చమురు మార్కెటింగ్ కంపెనీలు తీవ్రంగా ఖండించాయి. శాంపిల్స్ సేకరణ, పరీక్షా విధానాలు నిర్దేశిత చట్టబద్ధమైన మార్గదర్శకాల ప్రకారం జరగలేదని ఆక్షేపించాయి. తాము దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 893 శాంపిల్స్‌తో జాయింట్ క్వాలిటీ మానిటరింగ్ నిర్వహించామని, అందులో కర్ణాటకకు చెందిన 56 శాంపిల్స్ కూడా ఉన్నాయని తెలిపాయి. ఈ పరీక్షల్లో ఇథనాల్ శాతం 19 నుంచి 21 శాతం మధ్యలోనే ఉందని, కర్ణాటక శాంపిల్స్‌లో సగటున 19.3 శాతంగానే నమోదైందని స్పష్టం చేశాయి. ఈ తాజా వివాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం, దాని ప్రభావంపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. వాహనాల పనితీరు, వినియోగదారులపై పడుతున్న భారంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మూడేళ్ల కష్టం ప్రజల కోసమా.. కమిషన్ల కోసమా?

చేయడానికా లేక కమిషన్లు, డబ్బులు సంపాదించడానికా అని ప్రశ్నించారు. నిజంగా అంతగా కష్టపడితే కేసీఆర్ హయాంలో రైతులకు అందించిన 24 గంటల విద్యుత్ ఇప్పుడు ఏడు, ఎనిమిది గంటలకే ఎందుకు పరిమితమైందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల రైతుల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఆరోపించారు.

యూరియా కోసం రైతుల ఎదురుచూపులు..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అవసరమైన యూరియా బస్తాలను ఆటో డ్రైవర్ల ద్వారా నేరుగా పొలాల వద్దకు చేరవేసే పరిస్థితి ఉండేదని హరీశ్‌రావు అన్నారు. ప్రస్తుతం యూరియా కోసం రైతులు చెప్పులు వరుసలో పెట్టి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని విమర్శించారు. యాప్‌లో బుకింగ్ కోసం ప్రయత్నించి, యూరియా దొరికితే లాటరీ తగిలినట్లుగా భావించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కరోనా మహమ్మారి సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు పథకాన్ని కొనసాగించారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం మూడు విడతల్లో రైతుబంధు నిధులు సరిగా అందించలేదని ఆరోపించారు. ఒకసారి ఎకరానికే, మరోసారి రెండు ఎకరాలకే నిధులు ఇచ్చారని, ఇంకోసారి పూర్తిగా నిలిపివేశారని విమర్శించారు. రైతులకు మరింత సాయం చేయాల్సింది పోయి, ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదని అన్నారు.

సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కాలేజీ కొడంగల్‌కు..

కొడంగల్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను హరీశ్‌రావు వివరించారు. రెండు 50 పడకల ఆసుపత్రులతోపాటు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేశామని, ప్రతి తండాకు బీటీ రోడ్లు నిర్మించామని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రతి మండలంలో గోదాములు నిర్మించామని, మిషన్ కాకతీయ కింద చెరువులను బాగుచేశామని పేర్కొన్నారు. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కాలేజీని కొడంగల్‌కు తరలించారని ఆరోపించారు. సిద్దిపేటలో వెయ్యి పడకల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీ పనులను మధ్యలోనే నిలిపివేశారని విమర్శించారు. సిద్దిపేట అభివృద్ధికి కొత్తగా ఒక్క ఇటుక కూడా వేయలేదని అన్నారు. రంగనాయక సాగర్ కాలువ పనులు నిలిచిపోయాయి..రంగనాయక సాగర్ కాలువల నిర్మాణాన్ని తమ ప్రభుత్వ హయాంలో 90 శాతం పూర్తి చేశామని హరీశ్‌రావు తెలిపారు. నరసింహగుంట చెరువును నింపే కాలువ వంటి పనుల్లో కొంత భాగమే మిగిలి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా మిగిలిన పనుల్లో తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. గ్రామాల్లో కొత్తగా గజం తారు రోడ్డు వేసిన దాఖలాలు కూడా లేవని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలకు ఎలాంటి ఖర్చు లేకుండా వైద్యం అందించడంతోపాటు కేసీఆర్ కిట్ ఇచ్చేవారని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాలింతలకు, వారి సహాయకులకు భోజన సదుపాయం కూడా కల్పించామని చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్ పథకాన్ని నిలిపివేసి ప్రభుత్వ ఆసుపత్రుల వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలని హరీశ్‌రావు సూచించారు. మాటలతో కాకుండా ప్రజలకు అవసరమైన విద్యుత్, సాగునీరు, ఎరువులు, వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'ట్రంప్‌ను ఇకపై నమ్మలేం'.. అమెరికా దాడుల భయంతో ప్రజలకు
అయోడిన్ మాత్రలు పంచుతున్న ఇరాన్!

అమెరికా నుంచి సైనిక దాడి జరగవచ్చనే ఆందోళనలతో అప్రమత్తమైన ఇరాన్

అణు కేంద్రాల సమీపంలో నివసించే ప్రజలకు అయోడిన్ మాత్రలు పంపిణీ

రేడియోధార్మికత నుంచి థైరాయిడ్ గ్రంథిని కాపాడేందుకు ఈ చర్య

విదేశీ మీడియా కథనాలను ఖండించిన ఇరాన్.. కానీ మాత్రల పంపిణీని ధ్రువీకరించిన వైనం

ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా కఠిన వైఖరితో పెరిగిన ఉద్రిక్తతలు

అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం కీలక ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. తమ అణు కేంద్రాలపై అమెరికా సైనిక దాడి చేయవచ్చనే ఆందోళనల మధ్య, ఆయా కేంద్రాల సమీపంలో నివసించే ప్రజలకు అయోడిన్ మాత్రలను పంపిణీ చేస్తోంది. అణు ప్రమాదం జరిగినప్పుడు వెలువడే రేడియోధార్మిక అయోడిన్ నుంచి థైరాయిడ్ గ్రంథిని కాపాడుకోవడానికి ఈ మాత్రలు ఉపయోగపడతాయి. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల తీవ్రతను తెలియజేస్తోంది.లండన్‌కు చెందిన 'ది టైమ్స్' పత్రిక కథనం ప్రకారం.. ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన ఓ అధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అణు కేంద్రాలకు రెండు నుంచి మూడు కిలోమీటర్ల పరిధిలో ఈ మాత్రలను పంపిణీ చేస్తున్నామని, ఇది యుద్ధ సమయాల్లో తీసుకునే ఒక సాధారణ చర్య అని ఆయన పేర్కొన్నట్టు ఆ పత్రిక తెలిపింది. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇకపై నమ్మలేమని, ఆయన దాడులకు దిగే అవకాశం ఉంది" అని ఆ అధికారి వ్యాఖ్యానించినట్లు కథనంలో పేర్కొన్నారు. మరోవైపు, ఇరాన్ అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు అవసరమైతే మరిన్ని సైనిక చర్యలు చేపట్టే అంశాన్ని అమెరికా అధికారులు చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అత్యంత పటిష్ఠమైన భద్రత కలిగిన 'పికాక్స్ మౌంటెన్' అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకునే అవకాశంపై కూడా చర్చలు జరుగుతున్నాయి. దాడుల పునరుద్ధరణపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని స్వయంగా ట్రంప్ వ్యాఖ్యానించడం ఈ ఆందోళనలకు మరింత బలాన్నిచ్చింది. గతంలో ఇరు దేశాల మధ్య జరిగిన సైనిక దాడులు, ప్రతిదాడుల నేపథ్యంలో తాజా పరిణామాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇరాన్ అధికారికంగా ఖండించినప్పటికీ, అణు కేంద్రాల వద్ద అయోడిన్ మాత్రల పంపిణీ జరగడం.. సంభావ్య దాడి ముప్పును ఎదుర్కొనేందుకు ఆ దేశం ఎంత తీవ్రంగా సన్నద్ధమవుతోందో సూచిస్తోంది.



విద్యార్థులకు విజయ్ సర్కార్ భారీ కానుక.. ఏకంగా రూ.2,000 కోట్లు!

తమిళనాడు విద్యార్థులకు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ శుభవార్త చెప్పారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందించేందుకు రూ.2,000 కోట్లు మంజూరు చేశారు. 'వెట్రి ల్యాప్‌టాప్ పథకం' పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. 2026–27 రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన ఈ పథకానికి ప్రభుత్వం తాజాగా పరిపాలనా అనుమతులు జారీ చేసింది.

ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలల్లో 2026–27 విద్యా సంవత్సరంలో మొదటి, రెండో ఏడాది డిగ్రీ, డిప్లొమా చదువుతున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించనున్నారు. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఆర్ట్స్, సైన్స్, వైద్య, న్యాయ, వ్యవసాయ, పశువైద్య, మత్స్యశాస్త్ర కోర్సుల విద్యార్థులు కూడా ఈ పథకానికి అర్హులు. గత విద్యా సంవత్సరంలో ల్యాప్‌టాప్‌లు అందుకోని ప్రొఫెషనల్ కోర్సుల మూడు, నాలుగో ఏడాది విద్యార్థులకూ అవకాశం కల్పించారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచి సామర్థ్యం ఉన్న ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో ఇంటెల్ కోర్ ఐ5 ప్రాసెసర్ లేదా దానికి సమానమైన సాంకేతికత ఉండనుంది.పథకం అమలును పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ల్యాప్‌టాప్‌ల కొనుగోలు బాధ్యతను ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ తమిళనాడు (జూజూజు)కు అప్పగించారు. నాణ్యత, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పరికరాలను కొనుగోలు చేయనున్నారు.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఆన్‌లైన్ తరగతులు, సాంకేతిక నైపుణ్యాల అభ్యాసం, ఉద్యోగ అవకాశాలకు సిద్ధమయ్యేందుకు ఈ ల్యాప్‌టాప్‌లు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

అయోధ్యలో దీపోత్సవం

సరయూ నదీ తీరం దీపకాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. అయోధ్యలో పదో దీపోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రామ్ కీ పైడీ ఘాట్ సహా నదీ తీరంలోని 56 ఘాట్లలో 30 లక్షలకు పైగా మట్టి ప్రమిదలను వెలిగించి భక్తులు ఆధ్యాత్మిక శోభను చాటారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. భక్తి, సంప్రదాయం, భారతీయ సాంస్కృతిక వారసత్వం ప్రతిబింబించేలా వేడుకలు సాగాయి. రావణుడిపై విజయం సాధించిన అనంతరం శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి ఏడాది దీపోత్సవం నిర్వహిస్తారు. త్రేతాయుగంలో శ్రీరాముడికి అయోధ్య ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికిన సంప్రదాయానికి ప్రతిరూపంగా ఈ వేడుకలను జరుపుతున్నారు. ఈ ఏడాది వేడుకలకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో పాటు పలువురు సాధువులు, ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా పూజలు.. అయోధ్య అభివృద్ధిపై సీఎం ప్రసంగం సాయంత్రం అయోధ్యకు చేరుకున్న ఉపరాష్ట్రపతికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందీబెన్ పటేల్ స్వాగతం పలికారు. అనంతరం ప్రముఖులు శ్రీరాముడు, జానకీదేవికి ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రామ్‌కథా పార్కులో నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. అయోధ్యలో చోటుచేసుకున్న మార్పులకు దీపోత్సవం ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రామజన్మభూమి ఉద్యమం, అందులో కరసేవకులు, సాధువులు చేసిన త్యాగాలను ప్రస్తావించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అయోధ్యలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. రామమందిర ప్రారంభంతో పాటు మహర్షి వాల్మీకి పేరుతో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల విస్తరణను ప్రస్తావించారు.

శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ స్థాయి 'స్ప్రింగ్ ఫెస్ట్ 2కే26'







నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 7 (నంది పత్రిక) నంద్యాలలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ స్థాయి విద్యార్థుల వార్షిక ఉత్సవం 'స్ప్రింగ్ ఫెస్ట్ 2ఎ26' ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురురాజ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకులు, గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి విచ్చేశారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. హేమంత్ రెడ్డి, ఎడ్యుకేషనల్ సెక్రటరీ విజయకుమారి, కార్యక్రమ కన్వీనర్లు శ్రావణి కుమారి మరియు ఇంతియాజ్ అహమ్మద్ పాల్గొన్నారు. ముందుగా విద్యార్థుల స్వాగత నృత్యంతో ప్రారంభమైన ఈ వేడుకల్లో, అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమ సమన్వయకర్త ఇంతియాజ్ అహమ్మద్ మరియు శ్రావణి కుమారి మాట్లాడుతూ.. "2014 నుంచి శ్రీ రామకృష్ణ కళాశాలలో 'స్ప్రింగ్ ఫెస్ట్'ను నిరంతరాయంగా విజయవంతంగా నిర్వహిస్తున్నాము. కళాశాల డైరెక్టర్ సూచన మేరకు విద్యార్థుల్లోని వ్యాపార ఆలోచనలను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు ఈ ఏడాది నూతనంగా 'రిచ్ మైండ్' (స్టార్టప్ ఐడియా) విభాగాన్ని చేర్చాము" అని తెలిపారు. అనంతరం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన విభాగాలు:

బ్రిలియంట్ బ్రెయిన్ (బెస్ట్ మేనేజర్)
ఫిన్‌స్టార్ (ఫైనాన్స్ ఐడియాస్)
పద్మవ్యూహం (క్విజ్ కాంపిటీషన్)
ప్రిజెంటమ్ (పీపీటీ ప్రజెంటేషన్)
రిచ్ మైండ్ (బెస్ట్ స్టార్టప్ ఐడియా)
కల్చరల్స్ (సింగింగ్, డ్యాన్సింగ్, ఫ్యాషన్ పరేడ్)
తదితర పోటీల వివరాలను వివరించారు.

కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఇలాంటి జాతీయ స్థాయి వేదికలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. గెలుపోటముల కంటే పోటీల్లో పాల్గొనడం, కొత్త విషయాలు నేర్చుకోవడమే ప్రధానమని సూచించారు. ముఖ్య అతిథి డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి సేవలను కొనియాడుతూ.. వేలాది మంది విద్యార్థులకు శిక్షణనిచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని, ఆయన సామాజిక సేవలను గుర్తించి రాయలసీమ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిందని గుర్తుచేశారు. అలాగే విద్యార్థులు అగ్రి-మేనేజ్మెంట్ వంటి ఆధునిక కోర్సులు, ఆన్‌లైన్ నైపుణ్యాభివృద్ధి శిక్షణలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ.. "నేడు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. 5 మంది విద్యార్థులతో ప్రారంభమైన మా ప్రస్థానం నేడు వేలాది మందికి చేరువైంది. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా సబ్జెక్టుపై పట్టు సాధించాలి. అకడమిక్ అంశాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుంటే ఇంటర్వ్యూలలో విజయం సులభమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రమం తప్పకుండా విడుదల చేసే రైల్వే, బ్యాంకింగ్ వంటి ఉద్యోగ పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలి. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, కళాశాల కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని సందేశమిచ్చారు. కార్యక్రమం ముగింపులో ముఖ్య అతిథి డాక్టర్ పి. దస్తగిరి రెడ్డిని కళాశాల యాజమాన్యం శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించింది. అనంతరం వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తమకు కేటాయించిన విభాగాల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.







నైతిక విలువల విశిష్ట పై అవగాహన సదస్సు.

ఇష్టంతో చదివితే విజయం మీదే --జెఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి.



బేతంచెర్ల నవంబర్ 7(నంది పత్రిక) ఇష్టంతో చదివితే విజయం మీదే అని శనివారం నాడు బేతంచర్ల పట్టణంలోని సుమేధా పాఠశాల యందు జె కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి నైతిక విలువల విశిష్టత పరీక్షల్లో ఎలా విజయం సాధించాలి అనే అవగాహన సదస్సును విద్యార్థులకు బహుమతుల ప్రధానంతో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా సదస్సును ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ ఇష్టం చదివితే విజయం మీదే అని ప్రణాళిక బద్ధంగా క్రమ శిక్షణగా టైమ్ విలువ తెలుసుకుంటే కృషి చేస్తే విజయం మీదేనన్నారు. రోటరీ క్లబ్ సభ్యుడు పాఠశాల డైరెక్టర్ ఎన్ విజయ నాగరాజు మాట్లాడుతూ నైతిక విలువల విశిష్టత వివరించారు. పెద్దలను గౌరవించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భజన కృష్ణయ్య, నాగేశ్వర్ రెడ్డి సుమేధా పాఠశాల కోఆర్డినేటర్ మహేశ్వరి, ఉపాధ్యాయులు కె.మద్దిలేటి, జి. సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, నాగలక్ష్మి, జయలక్ష్మి, సరస్వతి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు అనంతరం పాఠశాలలో చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అంద జేశారు.



మద్దిలేటి నరసింహుని సన్నిధిలో అన్నప్రసాద వితరణ.!





భక్తులతో పోటెత్తిన రంగాపురం క్షేత్రం
ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈఓ
రామాంజనేయులు.

బేతంచెర్ల, నవంబరు 7. నంది పత్రిక: నంద్యాల జిల్లా ఆర్.ఎస్. రంగాపురం సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శనివారం భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం పవిత్ర దినం కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనార్థం తరలివచ్చారు. కొండల నడుమ వెలసిన ఈ క్షేత్రం భక్తుల గోవింద నామస్మరణలతో మారుమోగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో క్యూలైన్లు, తాగునీరు తదితర సౌకర్యాలను ముందే సిద్ధం చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులకు అన్నదాన భవనంలో దాతల సహకారంతో నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలకమండలి చైర్మన్ ఉన్నం ఎల్లనాగయ్య, ఉపకమీషనర్ & కార్యనిర్వహణాధికారి (ఈఓ) ఎం. రామాంజనేయులు సంయుక్తంగా మాట్లాడుతూ.. క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. స్వామివారి కృపతో అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత నాణ్యంగా, పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ సూపరింటెండెంట్, సిబ్బంది, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూరులో ఇరువురు టిడిపి అభ్యర్థుల విజయం





బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 7: బండి ఆత్మకూరు లో ఒకటి ,రెండు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఇరువురు అభ్యర్థులు విజయం సాధించారు. నంద్యాలలో శనివారం జరిగిన కౌంటింగ్ లో ఇరువురు అభ్యర్థులు డిక్లరేషన్ ఫారంలను అందుకున్నారు. బండి ఆత్మకూరు వన్ నుండి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన బైరెడ్డి లక్ష్మిరెడ్డి సమీప అభ్యర్థి పై 449 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బండి ఆత్మకూరు టు లో తెలుగుదేశం పార్టీ తరపున ఎంపిటిసి అభ్యర్థిగా పోటీచేసిన బైరెడ్డి లక్ష్మీదేవి 310 ఓట్లతో మెజార్టీ సాధించారు.

జిల్లా స్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం

బహుమతులు అందచేసిన డాక్టర్ రామకృష్ణారెడ్డి



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 7 (నంది పత్రిక) నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో హనీఫ్ నగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు నిర్వహించిన నంద్యాల జిల్లా స్థాయి మూడవ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ లో విజేతలకు రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్.జి.రామకృష్ణా రెడ్డి,రోటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ సుబ్బయ్య,నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి లు బహుమతులు ప్రదానం చేశారు.

విజేతల వివరాలువివిధ కేటగిరీలలో మొదటి స్థానం సాధించిన క్రీడాకారులు:
బాలుర విభాగంలో ప్రజ్వల్,ధనిష్ రాయల్, ద్రువీత్,సాయి రోహన్, షాహుల్ అమీన్, సోహన్ బాలికల విభాగంలోషన్విత,లీలా అక్షర,మోక్షిత,శాలిని, తపస్య.

10 నుండి యాగంటి లో కార్తీకమాస ఉత్సవాలు

కార్తీక మాసోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన యాగంటి క్షేత్రం
ఈ నెల 10 నుంచి డిసెంబర్ 8 వరకు వైభవంగా మాసోత్సవాలు
నవంబర్ 24న నేత్రపర్వంగా కార్తీక లక్ష దీపోత్సవం
మంత్రి ఆదేశాలతో భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు ఈవో వెల్లడి

బనగానపల్లె , నవంబర్ 7నందిపత్రిక బనగానపల్లె మండల పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంనందు 10 నుండి డిసెంబర్ 8 వరకు కార్తీక మాసోత్సవాలు జరగనున్నట్లు కార్యనిర్వాహనాధికారి పాండురంగారెడ్డి తెలిపారు. నవంబర్ 24న కనులవిందుగా లక్ష దీపోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్తీక మాసంలో అత్యంత విశిష్టమైన కార్తీక సోమవారాలు (నవంబరు 16, 23, 30, డిసెంబర్ 7) క్షేత్రంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించబడతాయన్నారు. ముఖ్యంగా నవంబరు 24న వచ్చే కార్తీక పౌర్ణమి నాడు ఆలయ ప్రాంగణంలో "కార్తీక లక్ష దీపోత్సవం కార్యక్రమం ఉంటుందన్నారు

భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక వసతులు: ఆలయ ఈవో

రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు గావిస్తున్నట్లు తెలిపారు. క్యూలైన్లు తాగునీరు:లిలి రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ బారికేడ్లు, నిరంతర శుద్ధ జల సరఫరా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. మహా ప్రసాద వితరణ:ప్రత్యేక సోమవారాలు, పర్వదినాల్లో అన్నదాతల సహకారంతో భక్తులందరికీ నిరంతర అన్నదానం, ప్రసాద వితరణ ఉంటుందని స్వామివారి దర్శనానికి తరలివచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని, తృప్తితో తిరిగి వెళ్లేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.





కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన ఆదోని మున్సిపల్ చైర్మన్ స్వప్న, ఆమె భర్త మల్లప్ప

ఆదోని అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం.. ప్రత్యేక నిధులు తీసుకొచ్చి పట్టణ రూపురేఖలు మారుద్దాం కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

కర్నూలు సిటీ నందిపత్రిక ఆదోని మున్సిపల్ చైర్మన్‌గా గెలుపొందిన మల్లప్ప సతీమణి స్వప్నమ్మ శనివారం కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ను ఆదోని నివాసంలోని క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ స్వప్నమ్మను ఆత్మీయంగా పలకరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆదోని పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురూ చర్చించుకున్నారు. ఆదోని పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి పట్టణంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ఆదోని రూపురేఖలు మార్చేలా కృషి చేద్దామని ఈ సందర్భంగా మాట్లాడుకున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



నేషనలిస్ట్ ఎలైట్ ఫోరమ్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయం 150 వసంతాల వేడుకలు



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 07. (నంది పత్రిక): నంద్యాలలోని పద్మావతి నగర్‌లో ఉన్న న్యూక్లియస్ జూనియర్ కళాశాలలో, నేషనలిస్ట్ ఎలైట్ ఫోరమ్ ఆధ్వర్యంలో 'వందేమాతరం గేయం 150 వసంతాల వేడుకలు' ఘనంగా జరిగాయి. కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది. బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించడంతో సభ ప్రారంభించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా, ముఖ్య వక్తలుగా డాక్టర్ భార్గవవర్ధన్ రెడ్డి, గెలివి శ్రీకాంత్, డాక్టర్ ఉదయ్ శంకర్, శ్రీ రాంప్రసాద్ లు హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గేయం యొక్క విశిష్టతను, అది దేశ ప్రజలను ఏ విధంగా సమైక్య పరిచిందో వివరించారు. డాక్టర్ భార్గవవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలు మరియు చరిత్ర గురించి అవగాహన పెంచుకోవాలని కోరుతూ, వందేమాతర ఉద్యమ సారాంశాన్ని విద్యార్థులకు వినిపించారు. గెలివి శ్రీకాంత్ మాట్లాడుతూ త్వరలో జరుపుకోబోయే 100 సంవత్సరాల స్వాతంత్ర్య ఉత్సవాలకు మనం సిద్ధం కావాలని, ప్రతి విద్యార్థి తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం దేశభక్తి కలిగి ఉండాలని, దేశం కోసం ఏ త్యాగానికైనా సిద్ధపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం..

కూటమి ప్రభుత్వంపై పోతిరెడ్డి నాగార్జున రెడ్డి తీవ్ర విమర్శలు

పోరుమామిళ్ల, నవంబర్ 7 (నంది పత్రిక): ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందని మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

ఎన్నికల్లో దౌర్జన్యాలు.. పోలీసుల తీరుపై విమర్శలు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో మాఫియా దౌర్జన్యాల గురించి మాట్లాడుకునేవారని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీ, కార్పొరేషన్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో దౌర్జన్యాలు, అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. వైసీపీ నాయకుల ఆస్తులను ధ్వంసం చేస్తున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని, తిరిగి వైసీపీ నాయకులపైనే అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ఎన్నికల కమిషన్, పోలీసు అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా పులివెందులలో టీడీపీ శ్రేణులు దౌర్జన్యాలు, దహనకాండకు పాల్పడ్డాయని, బయటి ప్రాంతాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చి అల్లర్లు సృష్టించారని ఆయన ఆరోపించారు. అనంతరం వైసీపీ నాయకులు, కార్యకర్తలపై సుమారు వెయ్యి మందికి నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి అరెస్టులు చేశారని పేర్కొన్నారు. పోలీసులు ఏకే-47 తుపాకులతో ప్రజలను బెదిరించే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

బీజేపీ, జనసేన నేతల మౌనంపై ప్రశ్నలు

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలను జాతీయ మీడియా ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బీజేపీ నేతలు, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ఘటనలపై స్పందించకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం జరుగుతున్న పరిణామాలపై మాట్లాడటం లేదని విమర్శించారు.

జగన్ హయాంలో ఎన్నికలు సక్రమంగా జరిగాయి

గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు సక్రమంగా జరిగాయని, ప్రస్తుతం ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఆగ్రహం పెరుగుతోందని అన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికలకు వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలి

త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరగనున్న నేపథ్యంలో గ్రామానికి మంచి చేసే వ్యక్తిని సర్పంచ్‌గా ఎన్నుకునే అవకాశం ప్రజలకు ఉంటుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధమై గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని అణచివేతకు కుట్ర అలాగే రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు ప్రాంతాల్లో ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకులను లక్ష్యంగా చేసుకుని అణచివేతకు పాల్పడుతున్నారనే అభిప్రాయాలు మేధావులు, విశ్లేషకులు, సీనియర్ నాయకుల నుంచి వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.రాజకీయాల్లో కర్మ సిద్ధాంతం తప్పదని, తప్పు చేసినవారికి ఏదో ఒకరోజు శిక్ష తప్పదని నాగార్జున రెడ్డి హెచ్చరించారు. ప్రస్తుతం దౌర్జన్యాలకు మద్దతు ఇస్తున్నవారు భవిష్యత్తులో అదే విధంగా అండగా నిలబడతారనే నమ్మకం లేదని వ్యాఖ్యానించారు.



కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పాలనకు ప్రజల మద్దతు

ప్రజలు అభివృద్ధి వైపు ఉన్నారని పరిషత్ ఫలితాలు స్పష్టం చేసాయి

ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వైసీపీ

ఓటమిని అంగీకరించలేక విమర్శలు చేయడం జగన్ రాజకీయ

వైఖరికి నిదర్శనం...మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె నవంబర్ 7నందిపత్రిక జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులు సాధించిన విజయాలు ప్రజల ఆకాంక్షలకు అద్దం పడుతున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.ప్రజలు ఎటువైపు ఉన్నారో ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని, ముఖ్యంగా వైసీపీకి బలమైన ప్రాంతాలుగా చెప్పుకునే రాయలసీమలో సైతం కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించారని అన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన కోరుకుంటున్నారని ఈ ఫలితాలు తెలియజేస్తున్నాయని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి లభిస్తున్న మద్దతుకు ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయని వెల్లడించారు.వైసీపీ అధినేత జగన్ ఇప్పటికైనా ప్రజాతీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. ప్రజలు ఇచ్చిన తీర్పును విశ్లేషించుకోకుండా, ఓటమిని అంగీకరించలేక జగన్ అవాస్తవాలు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమం వైపు ఉన్నారనే వాస్తవాన్ని ఇప్పటికైనా గుర్తించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ పరిషత్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో పనిచేస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే విధంగా తమ మద్దతు తెలియజేస్తారని, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజల ఆదరణ కొనసాగుతుందనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు.



కడమలకాల్వ , సంత జూటూరులో వైసీపీ విజయ ఢంఖా !

బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 7: అందరూ ఊహించినట్లుగానే కడమల కాల్వ, సంత జూటూరు గ్రామాలలో వైసిపి అభ్యర్థులు విజయఢంకాను మోగించారు. ఎంపీటీసీ ఎన్నికలు నెల రోజుల నుండి ప్రారంభం కాకముందే ఈ రెండు గ్రామాల నుండి వైసీపీ అభ్యర్థులే గెలుస్తారని ప్రజలు అంచనాలు వేశారు. ప్రజల అంచనాలకు అనుగుణంగానే రెండు గ్రామాలలో అభ్యర్థులు విజయ అవకాశాలను చవిచూశారు. కడమల కాల్వ గ్రామంలో వైసీపీ అభ్యర్థి మద్దిగారి రమణమ్మ సమీప అభ్యర్థి మద్దిగారి బాలలక్షమ్మపై 610 ఓట్లతో విజయం సాధించారు. సంత జూటూరుగ్రామంలో వైసిపి అభ్యర్థి పెద్దినేని శ్రీలత సమీప అభ్యర్థి ఎలగాల ధనలక్ష్మిపై 378 ఓట్లతో గెలుపు పొందారు. సంత జుటూరు , కడమల కాలువ గ్రామంలో తెలుగుదేశం అభ్యర్థుల గెలుపుకై తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రచారం చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.





పారిశుద్ధ్య నిర్వహణలో అంతరాయం ఉండరాదు

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఏవైనా తప్పనిసరి పరిస్థితుల్లో అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. శనివారం ఆయన రాజ్ విహార్, బుధవారపేట, బిర్లా కాంపౌండ్, క్రిష్ణ నగర్, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం సెట్టూరు కార్యాలయం పక్కనున్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరాయంగా కొనసాగాలని, రోడ్లు, ప్రధాన కూడళ్లు, నివాస ప్రాంతాల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో బాధ్యతగా విధులు నిర్వహించాలని, పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య పనుల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు.

బిజెపి, జనసేన అభ్యర్థుల ఓటమికి కారణాలు ఎన్నో!



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 7: ఎంపీటీసీ ఎన్నికలలో పోటీ చేసిన బిజెపి జనసేన అభ్యర్థులను ఎన్నికల ఫలితాలు చావు దెబ్బతీశాయి. కూటమి లో భాగంగా బిజెపి, జనసేన అభ్యర్థులకు గ్రామాలలో స్థానాలు కేటాయించాలని ఆ పార్టీకి చెందిన నాయకులు ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు మొదట్లో కడమలకాలవ గ్రామానికి కూటమి తరపున బిజెపి అభ్యర్థిని ప్రకటించారు. ఈ విషయంలో టిడిపి కార్యకర్తల నుండి వ్యతిరేకత రావడంతో, బిజెపి అభ్యర్థిని అక్కడి నుండి తొలగించి పెద్దదేవలాపురం, గ్రామానికి కేటాయించారు. ఈ విషయంలో కూడా టిడిపి కార్యకర్తలు నుండి వ్యతిరేకత ఎదురయ్యింది. ఆఖరి క్షణంలో టిడిపి పార్టీకి చెందిన కొందరు నాయకులు గ్రామానికి చేరుకొని ఇరు పార్టీల మధ్య సఖ్యత కుదిరించి కూటమి అభ్యర్థినీ బిజెపికి కేటాయించారు. అయితే ఈ విషయం టిడిపి వర్గాలకు మింగుడు పడనీయలేదు. పార్టీ అధిష్టానం చెప్పింది కాబట్టి మౌనంగానే ఈ విషయాన్ని అంగీకరించారు. గతంలో వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామ సర్పంచ్ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి సర్పంచిగా గెలుపొందడం జరిగింది. గ్రామానికి ఎంపిటిసి కి సంబంధించి బిజెపి అభ్యర్థిని కేటాయించడంతో, టిడిపి చెందిన పార్టీ వర్గాలు మౌనం వహించాయి. శనివారం జరిగిన కౌంటింగ్ ఫలితాలలో వైసిపి అభ్యర్థి విజయం సాధించడం జరిగింది. బీ.కోడూరు ఎంపీటీసీకి సంబంధించి అభ్యర్థిని కేటాయించడంలో తెలుగుదేశం పార్టీ పప్పులో కాలేసింది. గ్రామంలో టిడిపి పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నప్పటికీ, కూటమి అంటూ ఇక్కడ అభ్యర్థిత్వాన్ని జనసేన పార్టీకి కేటాయించింది. ఈ విషయం టిడిపి వర్గాలకు మింగుడు పడనీయలేదు. పార్టీ ఆదేశించింది అన్న కారణంతో టిడిపి వర్గీయులు జనసేన అభ్యర్థికి పోటీ చేసినప్పటికీ, చివరకు ఆ గ్రామంలో వైసీపీ అభ్యర్థి విశ్వనాధ్ రెడ్డి విజయం సాధించడం జరిగింది.

బ్రిక్స్ సుస్థినబుల్ లైఫ్ స్టైల్ వీక్ కార్యక్రమం



కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ఆసుపత్రిలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న "బ్రిక్స్ సస్టైనబుల్ లైఫ్ స్టైల్ వీక్" ముగింపు సందర్భంగా నేడు "రెడ్యూస్ వేస్ట్" (వ్యర్థాల తగ్గింపు) అనే అంశంపై చివరి రోజు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వ్యర్థాల పునర్వినియోగం మరియు పునరుత్పత్తి విధానాలపై అవగాహన కల్పిస్తూ నర్సింగ్ విద్యార్థులతో కలిసి ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేక అవగాహన ర్యాలీని నిర్వహించారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే మంచి అలవాట్లపై సిబ్బందికి, ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరచి చక్కగా చిత్రాలు వేసిన విజేతలకు బహుమతులు అందజేశారు. స్టాఫ్ నర్సులు టి. సంపత్ కుమార్, డి. అర్షద్ బాషా గార్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఆర్.యం.ఓ డా పి.పద్మజ , డిప్యూటీ సి.ఎస్.ఆర్.యం.ఓ వి.పద్మజ , అసిస్టెంట్ ప్రొఫెసర్ డా యం.వి కిరణ్ కుమార్ , నర్సింగ్ విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకంబలూరులో ఘనంగా టీడీపీ విజయోత్సవాలు..

ఎంపీటీసీగా యర్రం మౌనిక రెడ్డి ఘన విజయం



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 07 (నంది పత్రిక): మండల పరిధిలోని పెద్దకంబలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన యర్రం ప్రతాపరెడ్డి కుమార్తె యర్రం మౌనిక రెడ్డి తన సమీప సీపీఐ అభ్యర్థిపై 655 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడంతో గ్రామంలో అంగరంగ వైభవంగా గెలుపు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో ప్రజలు, అభిమానులు ఆమె నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేసి విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మౌనిక రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామస్తులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన ఇంటి గడప ఎప్పుడూ తెరిచే ఉంటుందని, సత్వరమే వాటిని పరిష్కరిస్తానని భరోసా ఇవ్వడంతో అక్కడున్న వారంతా సంతోషం వ్యక్తం చేశారు.

రుద్రవరం ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీ హవా..

14 స్థానాలకు గాను 7 కైవసం!

వైసీపీకి 6 స్థానాలు.. జనసేనకు ఒక స్థానం

రుద్రవరం ప్రతినిధి నవంబర్ 07 (నంది పత్రిక): రుద్రవరం మండలంలో మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఏడు స్థానాలు కైవసం చేసుకుని ఆధిక్యం కనబరచగా, వైఎస్సార్సీపీ ఆరు స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది, అలాగే జనసేన ఒక స్థానాన్ని దక్కించుకుంది. టీడీపీ తరఫున పెద్ద కంబలూరులో ఎర్రం మౌనిక, నాగులవరంలో గణిమద్దెల లక్ష్మీదేవి, చిన్న కంబలూరులో యడవల్లి లక్ష్మీదేవి, చిత్రేణిపల్లెలో దూదేకుల దస్తగిరమ్మ, రుద్రవరం-1లో గాంతి మంగమ్మ, మందలూరులో మదం పరిమళ, కోటకొండలో తొటెంపూరి రవికుమార్ విజయకేతనం ఎగురవేశారు. ఇక వైసీపీ నుంచి ఎర్రగుడిదిన్నెలో మండపాటి రవికుమార్, పేరూరులో శాగం సావిత్రమ్మ, రుద్రవరం-2లో నల్లవాగుపల్లి మహబూబీ, ఆలమూరులో నజీర్ బాషా, నరసాపురంలో శూలం ప్రసాద్, ఎల్లవత్తుల (శ్రీరంగాపురం)లో విజయలక్ష్మి జంగం గెలుపొందగా.. ముత్తలూరు స్థానం నుంచి జనసేన అభ్యర్థి యేరువల లక్ష్మీనారాయణ రెడ్డి విజయం సాధించి తమ పార్టీ ఖాతా తెరిచారు.



జడ్పీటిసి ఎంపిటిసి బ్యాలెట్ ఎన్నికల్లో అభివృద్ధి కి పట్టం కట్టిన ప్రజలు

ఆత్మకూరు మండలంలో 10 ఎంపీటీసీ స్థానాలకు 9 టిడిపి ఒకటి జనసేన జడ్పిటిసి టిడిపి కైవాసం

నంది పత్రిక ఆత్మకూరు సంద్యాల జిల్లా. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామాలలో శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలొ మండలంలో చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనించి రాబోయే రోజుల్లో టిడిపి జడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి పథకంలో ముందుకు పరిగెడుతాయని ప్రజలు బ్యాలెట్ ఎలక్షన్లలో కూటమి ప్రభుత్వని కి పట్టం కట్టినారు. ఆత్మకూరు మండల పరిధిలో పది ఎంపిటిసి స్థానాలు ఉండగా 10/9 టిడిపి కైవసం చేసుకోగా ఒకటి జనసేన కైవసం చేసుకున్నది.

ఆత్మకూరు మండలంలో జడ్పిటిసి స్థానంలోనూ ఎంపీటీసీల్లో దూసుకెళ్తున్న టిడిపి జడ్పిటిసి అభ్యర్థి 40 63 1. కురుకుంద(1): 105 ఓట్లతో మేకల రహేన

2. కురుకుంద (2) :306 ఓట్లతో గుల్ల నాగరాణి
3. కృష్ణాపురం : 223 ముడియాల రాజ ప్రతాప్ రెడ్డి
4. పిన్నాపురం : 173 ఓట్లతో తేనె మధుబాబు
5. ముష్టపల్లె : 302 ఓట్లతో గద్దల విజయ రత్నకుమారి
6. సిద్దాపురం దేరంగుల వెంకటమ్మ టిడిపి అభ్యర్థి 803 ఓట్లతో ఘనవిజయం.
7. శ్రీపతిరావు పేట టిడిపి అభ్యర్థి శేష శంకర్ 901 ఓట్లతో ఘనవిజయం 8. కరివేనా టిడిపి అభ్యర్థి లక్ష్మీదేవి 35 ఓట్లతో విజయం సాధించారు
9. నల్ల కాలువ టిడిపి అభ్యర్థి ఎం.సీ రహంతుల్లా 131 ఓట్లతో విజయం.
10. వడ్ల రామాపురం జనసేన పార్టీ అభ్యర్థి కర్నాటి లక్ష్మీదేవి 35 ఓట్లతో విజయం సాధించినారు



దీపావళి వేళ షేర్లు కొనాలనుకుంటున్నారా? ముహూరత్ ట్రేడింగ్ వేళలివే!

దీపావళి సందర్భంగా స్టాక్ మార్కెట్ సెలవులపై ఇన్వెస్టర్లలో నెలకొనే సందిగ్ధతకు తెరపడింది. లక్ష్మీపూజ ఆదివారం (నవంబర్ 8) రావడంతో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ), బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ఆ రోజు ప్రత్యేకంగా ముహూరత్ ట్రేడింగ్ నిర్వహించనున్నాయి. సాధారణ ట్రేడింగ్ ఉండకపోయినా.. నిర్ణీత సమయంలో షేర్ల కొనుగోళ్లు, అమ్మకాలు చేసుకోవచ్చు. కొత్త హిందూ సంవత్సరమైన సంవత్ 2083కు ఈ ప్రత్యేక సెషన్‌తో స్వాగతం పలకనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 1.15 గంటలకు ట్రేడింగ్ సభ్యుల లాగిన్లు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం 1.50 గంటల నుంచి బ్లాక్ డీల్స్ నిర్వహిస్తారు. ప్రీ-ఓపెనింగ్ సెషన్ మధ్యాహ్నం 2.05 నుంచి 2.20 గంటల వరకు ఉంటుంది.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఓట్ల లెక్కింపు

కర్నూలు బి. క్యాంపులోని సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

పోలీసు అధికారులకు భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.

కౌంటింగ్ ప్రక్రియ వద్ద అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మీడియా తో మాట్లాడారు.

జిల్లా వ్యాప్తంగా కర్నూలులో 2, ఎమ్మిగనూరులో 1, ఆదోనిలో 1, పత్తికొండలో 1, ఆలూరులో 1 మొత్తం 6 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపునకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని తెలిపారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు దాదాపు పూర్తయిందని, సాధారణ ఓట్ల లెక్కింపు అన్ని కేంద్రాల్లో ప్రశాంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు.

ఎన్నికల అధికారుల అనుమతి పొందిన అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే లోపలికి ప్రవేశం



ఉంటుందన్నారు. భద్రతా పరంగా సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించడంతో పాటు సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు. కర్నూలు ఎస్పీ తో పాటు కర్నూలు డిఎస్పీ రాఘవేంద్ర, సిఐలు మధుసుధన్ రావు, చంద్రబాబునాయుడు,శేషయ్య, తబ్రేజ్ , ఎస్సైలు ఉన్నారు.

టిడిపికే ఎంపీపీ అధ్యక్ష పదవి

8 టిడిపి, ఆరు స్థానాల్లో వైసీపీ విజయం



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 7: ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి శనివారం జరిగిన ఫలితాల్లో 8 స్థానాలను టిడిపి, ఆరు స్థానాలలో వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. భోజనం, చిన్నదేవలాపురం ఎర్రపాడు లింగాపురం సింగవరం ఎర్రగుంట్ల బండి ఆత్మకూరు ఒకటి రెండు స్థానాలలో టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీకి సంబంధించి ఏ కోడూరు, బి కోడూరు,పార్నపల్లి, సంత జుటూరు, కడమల కాలువ, పెద్దదేవలాపురం గ్రామాలలోని ఎంపీటీసీ అభ్యర్థులు విజయ అవకాశాలను పుచ్చుకున్నారు. మెజార్టీ స్థానాలను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపొందడంతో, మండల పరిషత్ అధ్యక్ష పదవినీ టిడిపి అభ్యర్థి కైవశం చేసుకోనున్నారు. లింగాపురం గ్రామానికి చెందిన షేక్ షాహిదా మండల పరిషత్ అధ్యక్ష పదవిని అలంకరించబోతున్నారు. ఈ గ్రామంలో టిడిపి అభ్యర్థి గెలుపుకు గాను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలో స్వయంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి, అభ్యర్థి గెలుపుకు బుడ్డా కృషి చేశారు.

ఆదోని మండలం-2 జెడ్పీటీసీ స్థానంలో టీడీపీ ఘనవిజయం.

6 వేల ఓట్ల భారీ మెజారిటీతో శంకరమ్మ విజయకేతనం.

రెండు ఎంపీపీ స్థానాలూ టీడీపీ ఖాతాలోకి.

ఆదోని నంది పత్రిక ప్రతినిధి ఆదోని మండలం-2 జెడ్పీటీసీ స్థానంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించింది. టీడీపీ అభ్యర్థి కురువ శంకరమ్మ తన సమీప ప్రత్యర్థిపై సుమారు 6 వేల ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి సత్తా చాటారు. శంకరమ్మ గెలుపుతో టీడీపీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి.శంకరమ్మ టీడీపీ యువ నాయకుడు గోల్డ్ రఘు తల్లి కాగా, కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్పకు వియ్యంకురాలు కావడం విశేషం. కుటుంబ రాజకీయ నేపథ్యంతో పాటు టీడీపీ నాయకత్వం, కార్యకర్తల సమష్టి కృషి ఆమె విజయానికి దోహదపడినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

మీనాక్షి నాయుడు నాయకత్వంలో జోరు ఆదోని టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కె. మీనాక్షి నాయుడు నాయకత్వంలో పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. ఈ క్రమంలో మండలం-2 జెడ్పీటీసీ స్థానాన్ని భారీ మెజారిటీతో కైవసం చేసుకోవడంతో టీడీపీ శిబిరంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

రెండు ఎంపీపీ స్థానాలూ టీడీపీ ఖాతాలోకి ఇదిలా ఉండగా, ఆదోని మండలం-1, మండలం-2 పరిధిలోని రెండు ఎంపీపీ స్థానాలను సైతం టీడీపీ కైవసం చేసుకుంది. జెడ్పీటీసీ స్థానంతో పాటు రెండు ఎంపీపీ స్థానాల్లో ఆధిపత్యం సాధించడం ద్వారా ఆదోని గ్రామీణ ప్రాంత రాజకీయాల్లో టీడీపీ తన బలాన్ని చాటుకుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. జెడ్పీటీసీ విజయంతో పాటు రెండు ఎంపీపీ స్థానాలపై పట్టు సాధించడం ఆదోని గ్రామీణ రాజకీయాల్లో టీడీపీకి గణనీయమైన బలాన్ని చేకూర్చిందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. వరుస విజయాలతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

జిల్లావ్యాప్తంగా 6 కేంద్రాల్లో ప్రశాంతంగా కొనసాగుతున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

ఎమ్మిగనూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు జిల్లా వ్యాప్తంగా 6 కౌంటింగ్ కేంద్రాల్లో ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతోందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం కర్నూలు నగరంలోని బి.క్యాంపులో ఉన్న సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మీడియా తో మాట్లాడారు.

జిల్లా వ్యాప్తంగా కర్నూలులో 2, ఎమ్మిగనూరులో 1, ఆదోనిలో 1, పత్తికొండలో 1, ఆలూరులో 1 మొత్తం 6 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపునకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని తెలిపారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు దాదాపు పూర్తయిందని, సాధారణ ఓట్ల లెక్కింపు అన్ని కేంద్రాల్లో ప్రశాంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు.

ఎన్నికల అధికారుల అనుమతి పొందిన అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే లోపలికి ప్రవేశం ఉంటుందన్నారు. భద్రతా పరంగా సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించడంతో పాటు సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు. కర్నూలు ఎస్పీ తో పాటు కర్నూలు డిఎస్పీ రాఘవేంద్ర, సిఐలు మధుసుధన్ రావు, చంద్రబాబునాయుడు,శేషయ్య, తబ్రేజ్ , ఎస్సైలు ఉన్నారు.

జిల్లావ్యాప్తంగా 6 కేంద్రాల్లో ప్రశాంతంగా కొనసాగుతున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు.అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి, విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లా వ్యాప్తంగా 6 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు.

కర్నూలులో రెండు, ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ, ఆలూరులో ఒక్కొక్క కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.విజయం సాధించిన అభ్యర్థులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించకుండా, ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించకుండా ఉండాలని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదోని ఎ ఎస్పీ జయ శర్మ ఐపీఎస్ , సీఐలు మధుసూధన్ రావు, రామలింగమయ్య పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య ఎన్జీ రంగా



కర్నూలు సిటీ నందిపత్రిక స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు బాంధవుడు, ప్రముఖ రైతు నాయకుడు ఆచార్య ఎన్జీ రంగా జయంతి సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఏ సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఏ. సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... ఆచార్య ఎన్జీ రంగా స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, దేశంలోని రైతుల హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. రైతుల సమస్యలను పార్లమెంటులో బలంగా వినిపించి, వ్యవసాయ రంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహనీయుడని అన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతులకు గిట్టుబాటు ధరలు, సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. నేటి యువత ఆచార్య ఎన్జీ రంగా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని రైతుల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. రైతుల హక్కుల కోసం ఆచార్య ఎన్జీ రంగా చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు కిసాన్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ఏ. సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి బతుకన్న ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు సయ్యద్ ముషీద్ పిర్ ఖాద్రి, ఎస్సి సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, యు శేషయ్య, వార్డు ఇంచార్జ్ షబ్బీర్ నాయకులు మద్దిలేటి, మొదలగువారు పాల్గొని ఆచార్య ఎన్జీ రంగా కి ఘన నివాళులర్పించారు.

జిల్లావ్యాప్తంగా 6 కేంద్రాల్లో ప్రశాంతంగా కొనసాగుతున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

ఎమ్మిగనూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఎమ్మిగనూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎస్పీ సందర్శించి, ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు.భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 6 కేంద్రాల్లో కర్నూలులో రెండు కేంద్రాలు, ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ, ఆలూరులో ఒక్కొక్క కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించకుండా వ్యవహరించాలని, ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. కర్నూలు ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు మధుసూధన్ రావు , చిరంజీవి, రామాంజులు ఉన్నారు.

మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం



కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు నందలి స్థానిక బి క్యాంపులో గల ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో కర్నూలు ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశాన్ని మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహిళా ఐక్య వేదిక ప్రతిష్టాత్మకంగా చేపట్టే కార్యక్రమాలు సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3 వ తేదీ నుండి ఫాతిమా షేక్ జయంతి జనవరి 9 వ తేదీ వరకు జరిపే జయంతి వారోత్సవాల గురించి, బహుజన వనభోజనాల గురించి సభ్యులతో చర్చించి కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా మహిళా ఐక్య వేదిక టీమ్ సభ్యులకు దిశానిర్దేశం చేయడం జరిగింది. అలాగే మహిళా ఐక్య వేదిక సభ్యులు అందరూ కూడా క్రమశిక్షణతో సంఘం యొక్క విధివిధానాలకు లోబడి పనిచేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈరమ్మ ,హుస్సేన్ బీ, ఆకుతోట పద్మావతి, ఖాసింబీ,షేకున్ బీ,రేవతి, రంగమ్మ ,అమీనాబీ, మాసుంబీ, కళావతి, మరియమ్మ ,కన్యాకుమారి, చిరంజీవమ్మ ,రమాదేవి , పద్మావతి,రామాంజినమ్మ ,రూతమ్మ ,కె .సుజాత, లక్ష్మీదేవి,మాదాసు సుజాత, బోయ భాగ్యమ్మ ,లక్ష్మీ ఎరుకల, నాగమ్మ ఎరుకల, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా మహానంది మండల ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు: టీడీపీ హవా,గట్టి పోటీ ఇచ్చిన వైసీపీ

టీడీపీ - 7,వైసీపీ - 4 స్థానాలు కైసవం ...

మహానంది నవంబర్ 07 (నంది పత్రిక):- మహానంది మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఇరు పార్టీల మధ్య 'సువ్వా-నేనా' అన్నట్లు సాగిన ఈ పోరులో చివరకు తెలుగుదేశం పార్టీ (ఛజూ) తన ఆధిక్యతను చాటుకుంది.

మొత్తం వెల్లడైన ఫలితాల్లో టీడీపీ ఆరు స్థానాలను కైవసం చేసుకోగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (ఛజూ) నాలుగు స్థానాల్లో విజయం సాధించింది.బుక్కాపురం స్థానంలో టీడీపీ అభ్యర్థి భారీ మెజారిటీ సాధించగా, అబ్బీపురం స్థానంలో వైసీపీ అభ్యర్థి కేవలం 15 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించడం గమనార్హం.

గెలుపొందిన అభ్యర్థుల పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

తెలుగుదేశం పార్టీ (ఛజూ) విజేతలు:

బుక్కాపురం: బుడ్డారెడ్డి యశస్విని అత్యధికంగా 736 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. తిమ్మాపురం-2: నందిమల్ల వెంకట సుబ్బమ్మ 270 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఖ.బొల్లవరం: షేక్ నిమ్మ చట్ల మదర్ వలి 256 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సీతారామపురం: శివ కేశవులు 245 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

మసీదుపురం: ఆవుల సుబ్బలక్ష్మమ్మ 184 ఓట్ల మెజారిటీతో విజయం దక్కించుకున్నారు.

తిమ్మాపురం: ఉల్లి మధుమణి 134 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

. గాజులపల్లి -1 బుడ్డా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి - 23 ఓట్లతో గెలుపొందారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

(ఛజూ) విజేతలు:

తమ్మడపల్లి: కొమ్మ మహేశ్వర్ రెడ్డి 308 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

గాజులపల్లి-2: కే. లక్ష్మీదేవి 153 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

గోపవరం: పులిచర్ల వెంకటలక్ష్మి 144 ఓట్ల మెజారిటీతో విజయం దక్కించుకున్నారు.

అబ్బీపురం: షేక్ నూర్ భాషా కేవలం 15 ఓట్ల స్వల్ప మెజారిటీతో ఉత్కంఠ భరిత విజయాన్ని అందుకున్నారు. మండలంలో మెజారిటీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.





కర్నూలు కార్పొరేషన్ 44 వార్డు కార్పొరేటర్ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

బీజేపీ నాయకులు వేల్పుల గోపాల్



కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు కార్పొరేషన్ బిజెపి 44 వార్డు కార్పొరేటర్ బి.రమాదేవి ఎ/శీ యం.గంగాధర్ మాట్లాడుతూ కూటమి భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు వార్డు నందు ప్రజలందరికీ పేరు పేరునా ధన్యవాదములు, తెలియజేస్తూ వార్డులో ఉన్నటువంటి ప్రతి దేవాలయంను సందర్శించి దేవి దేవతల ఆశీస్సులు తీసుకోని అనంతరం ప్రజల వద్దకు వెళ్లి నాకు కర్నూలు కార్పొరేషన్ 44 కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన మీకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదములు తెలియజేసారు ఈకార్యక్రమంలో కూటమి నాయకులు విశ్వనాథ్ నాగరాజు వేల్పుల గోపాల్ పవన్ తారకేశ్వరరెడ్డి రవి ప్రవీణ్ ప్రకాష్ శివ శంకర్ మాధవ్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు



కర్నూలు సిటీ నందిపత్రిక దీపావళి పండుగను పురస్కరించుకుని కర్నూలు జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరిలో ఐక్యత, సోదరభావం, ప్రేమానురాగాలను పెంపొందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కర్నూలు జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని బోయ క్రాంతి నాయుడు ఆకాంక్షించారు.

మహానంది మండలం జెడ్పిటిసిగా టీడీపీ అభ్యర్థి కిలారి లక్ష్మీదేవి విజయం



మహానంది నవంబర్ 07 (నంది పత్రిక):- మహానంది మండల జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించింది.హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల పోరులో బొల్లవరం గ్రామానికి చెందిన టీడీపీ అభ్యర్థి కిలారి లక్ష్మీదేవి తన సమీప వైసీపీ అభ్యర్థి మందా తులసమ్మపై 850కి పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ఉత్కంఠ భరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో మొదటి నుంచి ఇరు పార్టీల మధ్య గట్టి పోటీ నడిచినప్పటికీ, చివరకు విజయం టీడీపీ అభ్యర్థిని వరించింది. ఈ విజయం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి సంబరాలు చేసుకున్నారు.

కల్లూరులో టిడిపి కి పూర్వ వైభవం

టీడీపీ 10 ఎంపీటీసీ స్థానాలలో, వైకాపా 3 ఎంపీటీసీ స్థానాలలో విజయకేతనం

మండలంలో మొత్తం ఓట్లు 38, 479 కాగా ఓటు హక్కు వినియోగించుకున్న 31, 473 మంది ఓటర్లు

13 ఎంపీటీసీ స్థానాల పరిధిలో 1114 నోటా, చెల్లని ఓట్లు గా నమోదు.

వివిధ పార్టీలకు చెందిన ఎంపీటీసీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు 30, 359







కర్నూలు సిటీ నంది పత్రిక మండల పరిషత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అత్యధిక ఎంపీటీసీ స్థానాలు గెలుపొంది మండలానికి పూర్వవైభం తీసుకువచ్చింది . శనివారం కల్లూరు అర్బన్ పరిధి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించారు. మండల పరిషత్ 13 ఎంపీటీసీ స్థానాల ఫలితాల్లో 10 మంది ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకోగా, ప్రతిపక్ష పార్టీ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ మూడు ఎంపీటీసీ స్థానాలను దక్కించుకుంది. ఏ గోకులపాడు స్థానంలో వైకాపా అభ్యర్థి ఎం జయరామిరెడ్డి 69 ఓట్ల మెజార్టీతో టిడిపి అభ్యర్థి నాగేశ్వర్ రెడ్డి పై విజయం సాధించారు. బస్తిపాడు స్థానంలో టిడిపి అభ్యర్థి బోయ మహాలక్ష్మి 129 ఓట్ల మెజార్టీతో, బొల్లవరం స్థానంలో టిడిపి అభ్యర్థి పల్లె రవీంద్రనాథ్ రెడ్డి 391 ఓట్లతో, చిన్నటేకూరు స్థానంలో బోయ రాధ 206 ఓట్ల మెజారిటీతో, కొంగనపాడు స్థానంలో టిడిపి అభ్యర్థి పెద్ద బోయిన మౌనిక 50 ఓట్ల మెజారిటీతో, నాయకల్లు స్థానంలో టిడిపి అభ్యర్థి గోగురి శివ భువనేశ్వరి 69 ఓట్ల మెజారిటీతో, పర్ల -1 స్థానంలో టిడిపి అభ్యర్థి కోడెల సుదర్శనం 164 ఓట్ల మెజారిటీతో, పర్ల-2 స్థానంలో టిడిపి అభ్యర్థి తోల్ల అయ్యరాజు 544 ఓట్ల మెజారిటీతో, పెద్దటేకూరు స్థానంలో టిడిపి అభ్యర్థి ఎస్ కె మమత 140 ఓట్ల మెజారిటీతో, సల్కాపురం స్థానంలో వైకాపా అభ్యర్థి దండు వాణి 170 ఓట్ల మెజారిటీతో, తడకనపల్లి స్థానంలో టిడిపి అభ్యర్థి షేక్ సాహేరబి 306 ఓట్ల మెజారిటీతో , ఉలిందకొండ -1 స్థానంలో టిడిపి అభ్యర్థి ఎస్ అపర్ణ 560 ఓట్ల మెజారిటీతో, ఉలిందకొండ-2 స్థానంలో టిడిపి అభ్యర్థి బోయ సాయి కిరణ్ కుమార్ 23 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గెలుపొందిన వారందరూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చేతులమీదుగా ఎన్నికైన ధ్రువీకరణ పత్రాలు అందుకున్నారు..

ఎంపీపీ స్థానం టిడిపి కైవసం.. కల్లూరు మండలం ప్రజా పరిషత్ చైర్మన్ స్థానాన్ని టిడిపి కైవసం చేసుకుంది మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలలో 10 స్థానాలను టిడిపి అభ్యర్థులు గెలుపొందారు. ఎంపీపీ స్థానం దక్కించుకోవడానికి పలువురు నాయకులు పోటీపడుతున్నారు. ప్రధానంగా తడకనపల్లి ఎంపీటీసీ స్థానం నుంచి విజయం సాధించిన మాజీ సర్పంచ్ షేక్ సహేరా బి ఒకవైపు, బొల్లవరం ఎంపీటీసీ స్థానం నుంచి గెలుపొందిన పల్లె రవీంద్రనాథ్ రెడ్డి మరోవైపు ఎంపీపీ స్థానాన్ని దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వీరిలో ఒకరిని ఎంపీపీ స్థానం దక్కే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



ఎంపిటిసి, జెడ్పిటిసి ఫలితాలలో టిడిపి ప్రభంజనం





ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 7, నంది పత్రిక ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఈ నెల 5 వతేదీన జరిగిన ఎంపిటిసి, జెడ్పిటిసి పోలింగ్ నకు శనివారం స్థానిక వైపిపిఎం జూనియల్ కళాశాలలో భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య కౌంటింగ్ నిర్వహించారు. ఓట్ల లెక్కింపులో ఎంపిటిసి, జెడ్పిటిసి టిడిపి అభ్యర్థుల హవా కొనసాగింది. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 71 ఎంపిటిసి స్థానాలు ఉండగా అందులో 42 టిడిపి, 25 వైసీపీ, 4 జనసేన స్థానాలు కైవశం చేసుకున్నాయి. అలాగే ఆరు మండలాలలో జెడ్పిటిసి స్థానాలు టిడిపి కైవశం చేసుకోవడం విశేషం. అలాగే ఆళ్లగడ్డ మండలంలో 10 ఎం పిటిసిలకు 6 టిడిపి, 3 వైసీపీ, 1 జనసేన అభ్యర్థులు గెలుపొందారు. నల్లగట్ల శీలం గీతావాణి 1938 ఓట్ల మెజారిటీ, బత్తలూరు ఇరిగెల మౌనిక 1894 ఓట్ల మెజారిటీ, ఓబుళంపల్లె దూదేకుల అశోక్ 2069 ఓట్ల మెజారిటీ, మిట్టపల్లె కాసిపోగుల వీరన్న 1331 ఓట్ల మెజారిటీ, ఆర్ కృష్ణాపురం గూడూరు రసూల్ బీ 1613 ఓట్ల మెజారిటీ, బాచిపల్లె బుక్కే మల్లేశ్వరి బాయి 1892 ఓట్ల మెజారిటీ తో టిడిపి ఎంపిటిసి లుగా, జి. జంబులదిన్నె మేకల లక్ష్మి 2182 ఓట్ల మెజారిటీ, కోట కందుకూరు నలజన లక్ష్మి దేవి 1811 ఓట్ల మెజారిటీ, అహోబిలం కోయినగుంట్ల భారతి 2023 ఓట్ల మెజారిటీ తో వైసీపీ ఎంపిటిసిలు గా, పాతకందుకూరు గున్నాల ఉదయశ్రీ జనసేన 1916 ఓట్ల మెజారిటీ తో ఎంపిటిసి లుగా గెలుపొందారు. ఆళ్లగడ్డ జెడ్పిటిసిగా టిడిపి అభ్యర్థి పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి తమ ప్రత్యర్థులపై 15745 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగుర వేశారు. డిక్లరేషన్ ఫామ్ అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విజయానికి కృషిచేసిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు, తమకు అన్నివిదాలుగా సహకారలు అందించిన మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

బాదంపప్పు బద్ద మీద దీపావళి శోభ.





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 07 . (నంది పత్రిక):నంద్యాల కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ దీపావళి పర్వదినం పురస్కరించుకొని బాదంపప్పు బద్ద మీద మైక్రో బ్రష్ తో వాటర్ కలర్ పెయింటింగ్స్ ద్వారా దీపావళి గురించి సూక్ష్మ చిత్రాలను వేశారు. ఈ చిత్రం వేయడానికి రెండున్నర గంటల సమయం పట్టిందన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ఈ చిత్రం లో నరకాసురుడనే రాక్షసున్ని సత్యభామ సంహరిస్తునట్లు, ప్రక్కనే శ్రీకృష్ణుడు వున్నట్లు, నరకాసురుడు భయంకర రూపంలో వున్నట్లు,అలాగే ఆరు ప్రమిదల దీపాలు వరుసగా వున్నట్లు ఇలా చిన్న బాదంపప్పు మీద ఇన్ని సూక్ష్మ చిత్రాలను వేసాను.భారత దేశంలో దీపావళి పండుగ అత్యంత వేడుకగా జరుపుకుంటారు.హిందువులకు ముఖ్యమైన పండుగ. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు సత్యభామతో కలసి లోక కంటకుడైన నరకాసురుని వధించినందులకు గుర్తుగా ప్రజలు సంతోషంగా ఈ పండుగ ను జరుపుకుంటారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా నిలుస్తుంది. దీపావళి అంటే "దీపాల వరుస "అని అర్థం. దీప అంటే కాంతి లేదా దీపం మరియు ఆవలి అంటే వరుస. ఈ రెండు పదాల కలయిక వల్ల దీపావళి అని అంటారు. చీకటిని పారద్రోలుతూ ఇళ్ల ముందర ప్రమిదలతో దీపాలు వెలిగిస్తారు. రాత్రి వేళలో పిల్లలు, పెద్దలు టపాసులు కాలుస్తూ ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. అందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు.

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ
టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్ రామ్ నాయుడు
భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు

ఆళ్లగడ్డ మండల ప్రజల రుణం తీర్చుకుంటాను
జడ్పిటిసి నాయకులు పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 7 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలం జడ్పిటి అభ్యర్థిగా పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఘన విజయం సాధించారు శనివారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల కౌంటింగ్ కార్యక్రమం ఈ సందర్భంగా పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి 18 605 ఓట్ల మెజార్టీతో ఆయన విజయం సాధించారు ఈ సందర్భంగా ఎన్నికల అధికారుల చేతుల మీదుగా ఆయన డిక్లరేషన్ పత్రాన్ని అందుకున్నారు గెలుపొందిన జడ్పిటిసి పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన గెలుపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ లకు అంకితం అన్నారు ఆలగం ఆళ్లగడ్డ మండల ప్రజలకు తాను రుణపడి ఉంటానని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీనియర్ టిడిపి నాయకులు భార్గవ్ రామ్ నాయుడు టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు మండల టిడిపి నాయకులకు కార్యకర్తలకు బిజెపి జనసైకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ఆళ్లగడ్డ మండల ప్రజల రుణం తీర్చుకుంటానని పో రెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు ఆళ్లగడ్డ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు అత్యధిక మెజార్టీతో గెలిపించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు

ఆళ్లగడ్డలో టిడిపి ప్రభంజనం

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నాయకత్వంపై పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహం



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 7 నంది పత్రిక ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టిడిపి ఘనవిజయం సాధించడం పై కార్యకర్తలు నాయకుల మనో గతం ఇలా ఉంది 6 మండలాలు 6 జడ్పీటీసీలు 6 ఎంపీటీసీలు అన్ని పసుపు జెండా కైవసం చేసుకుంది ఉమ్మడి కర్నూలు జిల్లాలనే కాదు ఆళ్లగడ్డ రాజకీయ చరిత్రనే ఇదో ఒక సరికొత్త రికార్డు ఏకగ్రీవాలతో కాదు ప్రత్యర్థులతో నేరుగా తలపడి ప్రజాక్షేత్రంలో పోటీ చేసి ప్రజల మద్దతుతో విజయాలు సాధించిన ఘనత ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీదే అని ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని 6 మండలాల్లో 6 జడ్పిటిసి స్థానాలు 6 ఎంపీపీ స్థానాలను టిడిపి పార్టీ కైవసం చేసుకుందని మొత్తం 71 స్థానాల గాను 47 స్థానాలలో విజయం సాధించి 70 శాతానికి పైగా స్థానాలను తన ఖాతాలో వేసుకుంది ప్రత్యర్థులకు గట్టి సమాధానం చెబుతూ జడ్పిటిసి స్థానాల్లో10 వేలకు పైగా మెజార్టీలతో విజయ దుందుభి మోగించింది ఇక్కడ గెలిచింది కేవలం అభ్యర్థులు మాత్రమే కాదు ఆళ్లగడ్డలో తెలుగుదేశం పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకం రాష్ట్రంలోనే తొలి మున్సిపాలిటీలో ఒకటిగా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కూడా టిడిపి తన ఖాతాలో వేసుకుంది చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను సైతం కైవసం చేసుకుని పట్టణ రాజకీయాల్లో తన ఆధిపత్యాన్ని చాటుకుంది బనగానపల్లెలో ఏకగ్రీవాల ద్వారా స్థానాలు దక్కించుకుంటే ఆళ్లగడ్డలు మాత్రం అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధమై ప్రత్యర్థులను ఎదుర్కొని ప్రజల తీర్పుతో విజయాలు సాధించడం టిడిపి పార్టీ ప్రత్యేకత 6 మండలాలు 6 జడ్పిటిసిలు 6 ఎంపీపీలు 47 ఎంపీటీసీలు మున్సిపాలిటీ పై పసుపు జెండా !ఇది సాధారణ విజయం కాదు ఆళ్లగడ్డలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు ఇచ్చిన తిరుగులేని తీర్పు ఈ విజయంతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నాయకత్వంపై పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది ప్రత్యర్థులకు రాజకీయంగా గట్టిగా సమాధానం ఆళ్లగడ్డ ప్రజల తీర్పుతో టిడిపి తిరుగులేని ఆదిత్యం ఆళ్లగడ్డలో పసుపు ప్రభంజనం ఆగలేదు ప్రజల మద్దతు మరింత బలంగా ముందుకు సాగుతుంది.



కర్నూలు జిల్లాలో కూటమి విజయపరంపర..

చక్రం తిప్పిన గుడిసె ఆది కృష్ణమ్మ నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపిన గుడిసె ఆది కృష్ణమ్మ
ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి నూతన ప్రజాప్రతినిధులు కృషి చేయాలి గుడిసె ఆది కృష్ణమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక

కర్నూలు జిల్లాలో కూటమి అభ్యర్థులు సాధించిన విజయాలు ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు.కోసిగి జడ్పీటీసీగా విజయం సాధించిన గిరయ్య జ్ఞానేష్, ఆదోని మండలం-1 ఎంపీపీగా ఎన్నికైన దిబ్బనకల లక్ష్మన్న సతీమణి కె. లక్ష్మీదేవి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ.. కూటమి అభ్యర్థుల విజయానికి అహర్నిశలు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు, తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో నూతన ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పార్టీ విజయమే కాదు.. ప్రజల అభివృద్ధే మనందరి లక్ష్యం. సమష్టి కృషితో కర్నూలు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని గుడిసె ఆది కృష్ణమ్మ స్పష్టం చేశారు.


పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

అశోకా ఉమెన్స్ కాలేజ్ 'డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన ర్యాలీ
వ్యర్థాల తగ్గింపు సుస్థిర జీవనశైలి' పై అవగాహన
ర్యాలీ ప్రారంభించిన డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి ప్రియాంక




కర్నూలు సిటీ నంది పత్రిక పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డిస్టిక్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి ప్రియాంక అన్నారు.కర్నూల్ నగరం దూపాడులోని 'అశోకా' ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు "బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు-2026" అశోకా మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారునవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన "వ్యర్థాలను తగ్గిద్దాం సుస్థిర జీవనశైలిని నిర్మిద్దాం" (రెడ్యూస్ వేస్ట్ బిల్డ్ ఖ సుస్టైనబ్లె లిఫెస్టైల్) ఒక వారం ఏడు ఆచరణలు ఒకే భూమి అనే పర్యావరణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ముగింపు రోజున 'డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్' అశోకా' మహిళా ఇంజినీరింగ్ కళాశాల (ఎన్ఎస్ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా విద్యార్థినిలకు వ్యర్థాల తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వస్తువులను తిరిగి ఉపయోగించడం, రీసైక్లింగ్ చేయడం వంటి మంచి అలవాట్లను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. తగ్గించు తిరిగి వాడు పునర్వినియోగం చేయి (రెడ్యూస్ , రేస్ , రేసైకిల్)"అనే 3ఆర్ సూత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి. ప్రియాంక విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత' అని, 'విద్యార్థినిలు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో చురుకుగా పాల్గొనాలని' సూచించారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి. ఒబులేసు మాట్లాడుతూ, మన రోజువారీ జీవితంలో చిన్న చిన్న మార్పులు పాటించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేయవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను ఒక వారానికే పరిమితం చేయకుండా ప్రతిరోజూ ఆచరించాలని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇచ్చి విద్యార్థినులచే ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో 'అశోకా' కళాశాల ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్స్, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి, అధ్యాపకులు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఆర్ రేణుక, ఎం జమాల్ వలి ఇతర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కల్లూరు జెడ్పిటిసి గా వాకిటి మాధవి
అత్యధిక మెజార్టీతో ఎన్నిక



కర్నూలు సిటీ నంది పత్రిక కల్లూరు మండల జడ్పిటిసిగా వాకిటి మాధవి 1890 ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ స్థానానికి నిర్వహించిన ఎన్నికలలో కల్లూరు మండలంలో 31 473 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.. దీనిలో టిడిపి అభ్యర్థి వాకిటి మాధవి తమ సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి వాకిటి లక్ష్మమ్మపై 1890 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు ఎన్నికల అధికారులు వాకిటి మాధవికి జెడ్పిటిసిఎన్నిక ధ్రువీకరణ పత్రం అందజేశారు

సిరివెళ్ల జడ్పీటీసీ ఎన్నికల్లో కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఘన విజయం



సిరివెళ్ల (నంది పత్రిక)24,487 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపు.. నంద్యాల జిల్లాలో అత్యధిక మెజారిటీ సాధించిన టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా రికార్డు నంద్యాల జిల్లా సిరివెళ్ల మండల జడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థిపై 24,487 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి, నంద్యాల జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందిన టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా నిలిచారు.ఈ విజయంతో సిరివెళ్ల మండలంలో టీడీపీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. కాగా, తనకు విజయాన్ని అందించిన సిరివెళ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు, ఓటర్లకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు శ్రీకాంత్ రెడ్డి గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

భీమవరం డివిజన్ జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతం.







జిల్లాలో నవంబర్ 5వ తేదీన నిర్వహించిన జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ, జిల్లా వ్యాప్తంగా పటిష్ట భద్రత నడుమ, ప్రశాంత వాతావరణంలో ప్రారంభం.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 7 నంది పత్రిక ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో భీమవరం డివిజన్ లో ఏర్పాటుచేసిన జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

శనివారం భీమవరం ఎస్.ఆర్.కె.ఆర్. కళాశాలలో జరుగుతున్న కౌంటింగ్ ఏర్పాట్లు ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ స్వయంగా పరిశీలించి, పర్యవేక్షించారు.

జిల్లా వ్యాప్తంగా భీమవరం, తాడేపల్లిగూడెం, నర్సాపురం మూడు ప్రధాన కేంద్రాలలో కౌంటింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో ని మూడు కేంద్రాల పరిధిలోని మొత్తం 20 మండలాలకు సంబంధించి 238 కౌంటింగ్ టేబుల్స్‌ను ఏర్పాటు చేయడమైనదన్నారు. ఎన్నికల లెక్కింపు నిమిత్తం 280 మంది అధికారులను రిజర్వ్ సిబ్బందితో కలిపి నియమించామని, మొత్తంగా 1,110 మంది సిబ్బందిని కేటాయించటం జరిగిందన్నారు. సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ అందించి లెక్కింపు విధులకు కేటాయించటమైనదన్నారు.

ఈ కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లాజాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్ప శ్రీ తో పాటు జిల్లా పరిషత్ సీఈవో, డిడిఓ దోసిరెడ్డి, డివిజన్ స్థాయి ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారన్నారు.

ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, పూర్తి పారదర్శకతతో ప్రశాంతంగా కౌంటింగ్ కొనసాగుతోందని తెలిపారు.

ఆళ్లగడ్డలో కార్లను దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 7 నంది పత్రిక ఆళ్లగడ్డలోని ఏఎన్ఆర్ చికెన్ సెంటర్ యజమాని, మున్సిపల్ చైర్ పర్సన్ వైసీపీ అభ్యర్థి పాతిమా బీ భర్త, వైసీపీ నాయకులు మహబూబ్ బాషా ఇంటి బయట ఉన్న మూడు కార్లు, ఒక బైక్ ను శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. రెండు కార్లు పూర్తిగా కాలిపోగా, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం సగభాగానికి పైగా దెబ్బతిన్నాయి. ఎన్నికల కౌంటింగ్ వేళ కార్లను దగ్ధం చేయడంతో ఆళ్లగడ్డలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గత రెండు రోజుల క్రితం మహబూబ్ బాషా కుమారుడు సాదిక్ పై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసిన విషయం తెలిసిందే. సిసి పుటేజ్ ఆదారాలతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపిటిసి ఎన్నికలలో టిడిపి హవా!



ఎమ్మిగనూరు అక్టోబర్ 7 నంది పత్రిక ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం 59 ఎంపీటీసీ లు ఉండగా టీడీపీ 40, వైఎస్ ఆర్ సీపీ 18, స్వతంత్ర అభ్యర్థి 1 గెలుపు పొందగా ఈ ఎన్నికలలో ఎమ్మిగనూరు మండలంలో మొత్తం 21 ఎంపీటీసీలగాను టిడిపి 13, వైఎస్ఆర్సిపి 8, గోనెగండ్ల మండలంలో మొత్తం 21 ఎంపీటీసీల గాను టిడిపి 12 వైఎస్ఆర్సిపి 9, నందవరం మండలంలో మొత్తం 17 ఎంపీటీసీలకు గాను టిడిపి 15, వైఎస్ఆర్సిపి 1, స్వతంత్ర అభ్యర్థి 1 గెలుపొందారు. ఎంపీటీసీ ఎన్నికలలో టిడిపి హవా కొనసాగింది, గెలుపొందిన కూటమి అభ్యర్థులు విజయ సంబరాలు చేసుకున్నారు. 10:34 ఎ.ఎం, 11/7/2026రి +91 97033 87541: ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మూడు జెడ్పిటిసి ఎన్నికలలో రెండు టిడిపి మరియు ఒకటి వైఎస్ఆర్సిపి అభ్యర్థులు గెలుపొందారు.ఎమ్మిగనూరు మండలం జడ్పిటిసి అభ్యర్థి గుమ్మల చిట్టమ్మ 10163 ఓట్ల మెజార్టీతో గెలిచి నియోజకవర్గంలో అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విజయం జగన్మోహన్ రెడ్డి గారికి అంకితం చేస్తానని, అదేవిధంగా మా మండలంలో జిల్లా పరిషత్ నిధులను రోడ్డు డ్రైనేజీ పారిశుధ్యపరులకు గ్రామంలో మౌలిక సదుపాయాలకు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

టెక్కలి నియోజకవర్గంలో టీడీపీ విజయదుందుభి..

పసుపు శ్రేణుల్లో పండుగ సంబరాలు!





ప్రజా తీర్పు.. బాధ్యతను మరింత పెంచింది!

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసిన టీడీపీ

నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడును కలిసి విజయానందం పంచుకున్న విజేతలు

ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి బ్యూరో చీఫ్ నవంబర్ 7 నంది పత్రిక స్థానిక సంస్థల ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని నమోదు చేయడంతో కూటమి శ్రేణుల్లో విజయోత్సాహం వెల్లివిరిసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని (టీడీపీ,జనసేన,బీజేపీ) తెలుదేశం పార్టీ అభ్యర్థులు సాధించిన విజయంతో నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. విజయం సాధించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ విజయానందాన్ని మంత్రితో పంచుకున్నారు. నాయకులు, కార్యకర్తలు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు విజయం సాధించిన అభ్యర్థులందరినీ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు తెలుగుదేశం పార్టీతో పాటు కూటమిపై ఉంచిన విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలు అందించిన విజయాన్ని కేవలం రాజకీయ విజయంగా కాకుండా, తమపై వారు పెట్టుకున్న నమ్మకానికి ప్రతీకగా భావించాలని సూచించారు.

ప్రజా తీర్పు.. బాధ్యతను మరింత పెంచింది!

ఎన్నికల్లో సాధించిన విజయం ప్రజాప్రతినిధుల బాధ్యతను మరింత పెంచుతుందని మంత్రి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, విద్య, వైద్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సమష్టి కృషితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

తెలుగుదేశం పార్టీ శ్రేణుల కష్టానికి దక్కిన గుర్తింపు!

ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు జనసేన, బీజేపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చేసిన కృషి అభినందనీయమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం, నాయకుల ఐకమత్య, కార్యకర్తల అంకితభావం విజయానికి దోహదపడ్డాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లాలని సూచించారు.

విజయాన్ని ప్రజలకు అంకితం చేయాలి!

ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులంతా ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగాలని, రాజకీయాలకు అతీతంగా గ్రామంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆకాంక్షించారు.

ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల రూపురేఖలు మార్చే దిశగా కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు వారధులుగా నిలవాలని సూచించారు.ఈ సందర్భంగా విజయం సాధించిన అభ్యర్థులు మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో నాయకులు, , కార్యకర్తలు, అభిమానుల సందడితో విజయోత్సవ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మండల జెడ్పీటీసీ పూజారి శైలజ, కోటబొమ్మాళి 1, 2 ఎంపీటీసీలు యమునా రెడ్డి, సింహాద్రమ్మ, నౌపడ, సంతబొమ్మాళి 2 ఎంపీటీసీ వాడరేవు పద్మావతి పాల్గొన్నారు. వీరితో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు లెక్కింపు హోరా హోరిగా జరిగాయి

- జడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీ రాజా కుమారి 646 ఓట్లతో విజయం

- 9 ఎంపీటీసీ స్థానాల్లో 5 వైఎస్ఆర్సిపి అభ్యర్థులు గెలుపు

- 4 టీడీపీ అభ్యర్థులు గెలుపు





కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలో 12 గ్రామపంచాయతీలకు గాను 9 ఎంపీటీసీ స్థానాలకు ఒక జడ్పిటిసి స్థానానికి ఈనెల ఐదవ తేదీన ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలకు శనివారం ఆత్మకూర్ గవర్నమెంట్ కాలేజీ నందు ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల అధికారి వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయ్యే 9 ఎంపీటీసీ స్థానాలకు గాను 4 ఎంపీటీసీ స్థానాలను వైయస్ఆర్సీపీ అభ్యర్థులు గెలుపొందారు 4 స్థానాలలో టిడిపి అభ్యర్థులు గెలుపొందారు జడ్పిటిసి స్థానంలో వైఎస్ఆర్సిపి తిరుపటి శ్యామలమ్మ పై టిడిపి అభ్యర్థి గూడెం రాజకుమారి 646 ఓట్లతో విజయం సాధించారు ఎంపీటీసీ స్థానాల వివరాలు గువ్వలకుంట్ల వైఎస్ఆర్సిపి ఎంపీటీసీగా సోమల సుధాకర్ రెడ్డి టిడిపి అభ్యర్థి బో రెడ్డి రామిరెడ్డి పై 320 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. ఎర్ర మఠం వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ అభ్యర్థి పెరుగు నాగలక్ష్మి రెడ్డి టిడిపి అభ్యర్థి అయిన చంద్రమౌళీశ్వర రెడ్డి పై 52 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కొక్కెరంచ వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ అభ్యర్థి బోయ లక్ష్మీదేవి టిడిపి అభ్యర్థి అయిన బోయ పూజిత పై 187 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అదేవిధంగా దుద్యాల-2 వైయస్సార్సీపి ఎంపీటీసీ అభ్యర్థి రాజముండ్రి పుల్లయ్య టిడిపి అభ్యర్థి అయిన ఈరగళ్ళ రాజు 20 ఓట్ల మెజారిటీ సాధించి గెలిచారు. కొత్తపల్లి వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ అభ్యర్థి పాలెం అనసూయమ్మ జనసేన అభ్యర్థి అయిన గద్దల శిరీష పై 826 ఓట్ల మెజారిటీతో మండలంలో అత్యధికంగా మెజారిటీ సాధించి ఎంపీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా దుద్యాల -1 టిడిపి అభ్యర్థి ప్రాతకోట వసంత శోభారాణి వైఎస్ఆర్సిపి అభ్యర్థి అయిన చందమాల శోబలత పై 71 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నందికుంట టిడిపి ఎంపిటిసి అభ్యర్థి షేక్ నాజియా సుల్తానా వైఎస్ఆర్సిపి అభ్యర్థి అయిన ఎర్రం నాగ భారతి 260 ఓట్ల మెజారిటీ సాధించి గెలుపొందారు. శివపురం టిడిపి అభ్యర్థి ఎర్రం నాగేశ్వరరావు యాదవ్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి అయిన షేక్ మహమ్మద్ గౌస్ పై 37 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గోకవరం టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి ఆత్మకూరు నారపు రెడ్డి వైఎస్ఆర్సిపి అభ్యర్థి అయిన ఎర్ర బండ్ల మల్లికార్జున రెడ్డి పై 87 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు ఎర్రమటం ఎంపీటీసీ స్థానానికి మరల టిడిపి వారు రికౌంటింగ్ కోరడంతో ఎన్నికల అధికారులు రీకౌంటింగ్ నిర్వహిస్తున్నారు ఎర్రమటం ఎంపీటీసీ స్థానంలో ఉత్కంఠం భరితంగా మారింది ఎర్రమాటం టీడీపీ అభ్యర్థి చంద్రమౌళిశ్వారెడ్డి పై వైయస్సార్సీపి అభ్యర్థి నాగలక్ష్మి రెడ్డి 53 ఓట్లతో విజయం సాధించారు

నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్లు నిర్వహించడం గర్వకారణం..



జాతీయ స్థాయి లో క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం కాస్మో పాలిటిన్ క్లబ్లో బహుమతుల ప్రధానోత్సవంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 7 నంది పత్రిక

భీమవరం, పట్టణంలో కాస్మోపాలిటన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాకరమైన క్రీడలను నిర్వహించ డం అభినందనీయమని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కాస్మోపాలిటన్ క్లబ్లో సిపి , ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న మెన్ అండ్ వుమెన్ టెన్నిస్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా శనివారం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వారం క్రితం నుండి పకృతి వైపరీత్యాలు సంభవించాయని ఆర్నాబ్,మురసు తుపానులు వచ్చి జిల్లాను అతలాకు తలం చేశాయని అయినప్పటికీ ప్రతికూల పరిస్థితుల్లో కూడా క్రీడా స్ఫూర్తితో తలపెట్టిన ఆలిండియా ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు.క్లిష్ట పరిస్థితుల్లో కూడా క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించి విజయవంతంగా టెన్నిస్ టోర్నమెంట్ ను నిర్వహించడం పట్ల హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో లో క్రీడాకారులను ప్రోత్సహించడానికి, దేశ ప్రతిష్టను పెంచడానికి ఇటువంటి టోర్నమెంట్లో దోహదపడు తాయన్నారు. కాస్మోపాలిటన్ క్లబ్, టెన్నిస్ టోర్నమెంట్ కమిటీలకు, పాల్గొన్న క్రీడాకారులకు, టోర్నమెంటు చీఫ్ రిపరీ జె. శివకుమార్ రెడ్డిలకు, దాతలకు అభినందనలు తెలియజేశారు.. ఈ సందర్భంగా విజేతలు అయిన టెన్నిస్ క్రీడాకారులకు కలెక్టర్ నాగరాణి నగదు, టోర్నమెంట్ కప్ లను, మెమెంటో లను అందించారు.టోర్నమెంట్ కమిటీ వైస్ చైర్మన్ తటవర్తి కృష్ణబాబు మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న తరుణంలో కూడా క్రీడల పట్ల ఉన్న అభిమానముతో కలెక్టర్ నాగరాణి సమయం కేటాయించుకుని బహుమతుల ప్రధానోత్సవం లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం సంతోషకరమని క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చేకూరి రాంబద్రి రాజు, భూపతి రాజు సుబ్బరాజు, ఉపాధ్యక్షుడు వేగేశ్న రమేష్, టోర్నమెంట్ కమిటీ చైర్మన్ ఉద్దరాజు కృష్ణ ప్రసాద్ లు కలెక్టర్ నాగరాణిని దుశ్శాలువతో సత్కరించి మేమేంటోను అందజేశారు. క్లబ్ జాయింట్ సెక్రెటరీ ఆర్, సుబ్బరాజు కార్యవర్గ సభ్యులు పేరిచర్ల వెంకట కృష్ణ వర్మ, ఏ బి బేగ్ తదితరులు , విరాళాలు అందించిన దాతలు, క్లబ్ సభ్యులు క్రీడాకారులు ప్రధానోత్సవంలో పాల్గొన్నారు.



తుఫాన్ ప్రభావం వల్ల దెబ్బతిన్న బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం, బ్యూరో చీఫ్ నవంబర్ 7 నంది పత్రిక జిల్లాలో ఆర్నబ్ తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న బాధితులకు నిత్యా వసర సరుకులు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకున్నా మని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం మొగల్తూరు మండలం ముత్యాల పల్లి గ్రామంలో ఆర్నాబ్ తుఫాను ప్రభావము వల్ల దెబ్బతిన్న బాధితుల కు జిల్లా కలెక్టర్ నిత్యవసర సరుకు లుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్నబ్ తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న బాధితులకు 5లక్షల63వేల మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. తుఫాను వల్ల దెబ్బతిన్న బాధితులకు 50 కేజీలు బియ్యం, ఒక కేజీ పంచదార, ఒక లీటర్ పామాయిల్, ఒక కేజీ కందిపప్పు, ఒక కేజీ ఉల్లిపాయ లు, ఒక కేజీ బంగాళ దుంప అన్ని కలిపి ఒకే సంచిలో అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ ,జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి సరోజిని, తహసిల్దార్ ఫరూక్ పాల్గొన్నారు.



'వృషకర్మ' నుంచి 'స్వాగ్ ఆఫ్ అర్జున్' పాట విడుదల.. స్టైలిష్ లుక్‌లో నాగచైతన్య


అక్కినేని నాగచైతన్య కథానాయకుడిగా దర్శకుడు కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వృషకర్మ'. మైథలాజికల్ థ్రిల్లర్, అడ్వెంచర్ అంశాల కలయికతో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. దీపావళి కానుకగా చిత్రబృందం తొలి లిరికల్ సాంగ్ 'స్వాగ్ ఆఫ్ అర్జున్'ను విడుదల చేసింది. నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ పాటలో నాగచైతన్య సరికొత్త స్టైలిష్ లుక్‌లో ఆకట్టుకున్నారు. ఈ సినిమాలో అర్జున్ పాత్రలో కనిపించనున్న చైతన్య.. పాటలో తన యాటిట్యూడ్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. 'కాంతార', 'విరూపాక్ష' చిత్రాలతో తనదైన సంగీతంతో ఆకట్టుకున్న ఆయన ఈ సినిమాకూ స్వరాలు సమకూరుస్తున్నారు. పాటకు అభినవకవి సాహిత్యం అందించారు. నాగచైతన్య సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా.. 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. రగుల్ డి.హెరియన్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భారీ సెట్లు, గుహల నేపథ్యంలో సాగే విజువల్ ఎపిసోడ్స్ సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లో భారీ ప్రాజెక్టుల్లో ఒకటిగా రూపొందుతున్న 'వృషకర్మ' డిసెంబర్ 4న పలు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

'కౌరిబురి: ది కర్స్ డ్ టెంపుల్' (నెట్ ఫ్లిక్స్) సిరీస్ రివ్యూ!



ఈ మధ్య కాలంలో బెంగాలీ సిరీస్ ల జోరు పెరుగుతోంది. ఓటీటీ ప్రేక్షకుల హృదయాలలో బెంగాలీ సిరీస్ లు తమ ప్రత్యేకతను చాటుతూ వెళుతున్నాయి. అలా తెలుగు ఆడియోతోను ఓటీటీ ఆడియన్స్ ముందుకు వచ్చిన మరో సిరీస్ గా 'కౌరిబురి: ది కర్స్ డ్ టెంపుల్' కనిపిస్తుంది. సయంతన్ ఘోషల్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్, 6 ఎపిసోడ్స్ గా రూపొందింది. ఈ నెల 6వ తేదీ నుంచి ఈ సిరీస్ 'నెట్ ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. భవతారణ్ ముఖర్జీ (జీతూ కమల్) తన తండ్రి నుంచి జ్యోతిష్యంతో పాటు కొన్ని మంత్రశక్తులను పొందుతాడు. జరగబోయే సంఘటనలు కొన్ని అతనికి ముందుగానే తెలుస్తుంటాయి. అస్సాంలో అడవీ ప్రాంతానికి దగ్గరలో ఉంటున్న 'మాధురి' కుటుంబం గురించి అతనికి తండ్రి చెబుతాడు. మాధురి (సోలంకీ రాయ్) ఆపదలో ఉందనీ, వెళ్లి కాపాడమని అంటాడు. ఒకప్పుడు మాధురి కుటుంబం భవతారణ్ ఇంటి పక్కనే ఉండేవారు. ఆ తరువాత వాళ్లు ఆ ఊరునుంచి వెళ్లిపోతారు. అప్పట్లోనే భవతారణ్ – మాధురి ఒకరిపట్ల ఒకరు ఆకర్షితులవుతారు. తండ్రి మాట ప్రకారం భవతారణ్ అస్సాం అటవీ ప్రాంతంలోని మాధురి ఇంటికి చేరుకు ంటాడు. మధురినీ చూడగానే, ఆమె ఒక దుష్ట శక్తిచేత పీడించబడుతోందనే విషయం అతనికి అర్థమవుతుంది. ఆమెకి 'అనీర్ బన్'తో వివాహం జరిగిందనీ, అతను ఏమైపోయాడనేది తెలియడం లేదని మాధురీ తల్లిదండ్రులు భవతారణ్ తో చెబుతారు. ఆ అడవి కూడా అనేక రహస్యాలతో కూడినదిగా భవతారణ్ కి అనిపిస్తుంది. అదే సమయంలో అతనికి 'పరాఖ్' అనే వ్యక్తి తారసపడతాడు. భవతారణ్ ని ఒక వృద్ధుడి దగ్గరికి తీసుకుని వెళతాడు. అడవి మధ్యలో ఒక భయంకరమైన గుహ ఉందనీ, ఆ గుహలో ఒక మాంత్రికురాలు 'కౌరిబురిదేవి'ని పూజిస్తుందని ఆ వ్యక్తి భవతారణ్ తో చెబుతాడు. ఆ గుహలోనే 'గోలోక్ పుష్పం' ఉందనీ, విషానికి విరుగుడులా పనిచేసే ఆ పుష్పమే మాధురిని కాపాడగలుగుతుందని అంటాడు. అయితే ఆ పుష్పాన్ని అక్కడి నుంచి తీసుకురావడం అనుకున్నంత తేలిక కాదని చెబుతాడు. అంతకంటే ముందుగా మాధురి భర్త ఆచూకీ తెలుసుకోవడం అవసరమని అంటాడు. ఆ మాంత్రికురాలు ఎవరు? ఆమె లక్ష్యం ఏమిటి? ఆ గుహలో నించి భవతారణ్ ఆ పుష్పాన్ని సంపాదించగలుగుతాడా? అనేది కథ. ఇది ఒక సూపర్ నేచురల్ థ్రిల్లర్. బెంగాలీ జానపద కథ ఆధారంగా రూపొందించబడిన సిరీస్. అది ఒక దట్టమైన అడవి .. ఆ అడవిలో ఒక భయంకరమైన గుహ .. ఆ గుహలో ఒక మాయా పుష్పం .. ఎలాంటి వ్యాధినైనా నివారించి బ్రతికించగల శక్తి ఆ మాయా పుష్పానికి ఉంటుంది. మహారాజు ప్రాణాలను కాపాడటం కోసం బయల్దేరిన కథానాయకుడు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటాడు? అనే జానపద కథ చాలామందికి తెలిసిందే. అదే దారిలో అదే తీరుగా నడిచే కథ ఇది. ఈ కథలో కథానాయకుడు తాను ఇష్టపడిన అమ్మాయిని క్షుద్రశక్తుల బారి నుంచి కాపాడటం కోసం రంగంలోకి దిగుతాడు. ఆ ప్రయత్నంలో తనకి ఎదురైన అవాంతరాలను అధిగమిస్తూ వెళతాడు. క్షుద్రపూజలు .. నరబలులు .. మంత్రిం చబడిన కాకులు .. రక్త స్పర్శ కారణంగా వికసించే మాయా పుష్పం .. వంటి అంశాలు ఈ సిరీస్ పై ఆసక్తిని పెంచుతూ వెళతాయి. రాత్రివేళలో అడవి నేపథ్యంలో సన్నివేశాలు మరింత ఉత్కంఠకు కారణమవుతాయి. అసలు 'కౌరిబురి' అమ్మవారు ఎవరు? అడవి నేపథ్యం .. దట్టమైన పొగ .. మంత్రించిన కాకుల గుంపులు ఎందుకోసం? వాటి వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి? అనే ఒక సందేహం ప్రేక్షకులకు వస్తుంది. అందుకు ఇచ్చిన వివరణ కనెక్ట్ అవుతుంది. స్క్రీన్ పై అందుకు సంబంధించిన హడావిడినే కొంతవరకూ భయపడుతుంది. సాధారణంగా క్షుద్రపూజలు చేసేవారికి ఏదో ఒక లక్ష్యం అయితే ఉంటుంది. తమ శక్తిని పెంచుకోవడమే ప్రధానంగా కనిపిస్తుంది. కానీ ఈ కథలో క్షుద్రపూజలు చేసే మాంత్రికురాలి లక్ష్యం ప్రేక్షకులను కాస్త ఇబ్బంది పెడుతుంది. ఈ అంశం దగ్గరే ఈ కథ కాస్త పక్కకి వెళ్లినట్టుగా అనిపిస్తుంది. మరో అంశం ఏదైనా ఎంచుకుంటే బాగుండేది అనే అభిప్రాయం కలుగుతుంది. క్షుద్రశక్తులు ఆవహించడం .. అవి ఆవహించినవాళ్లు చిత్రంగా ప్రవర్తించడం గట్రా ఈ సిరీస్ లో కనిపించవు. అది కూడా కాస్త వెలితిగా అనిపించే అంశమే. ఫొటోగ్రఫీ .. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఫరవాలేదు. ప్రధానమైన పాత్రలను పోషించిన ఆర్టిస్టులంతా బాగానే చేశారు. ఇక ఈ తరహా కథలలో చివరికి వచ్చేసరికి దైవశక్తికి .. దుష్టశక్తికి మధ్య భీకరమైన పోరాటమే జరుగుతూ ఉంటుంది. ఒక రేంజ్ లో క్లైమాక్స్ ను డిజైన్ చేస్తుంటారు. కానీ ఈ సిరీస్ లో క్లైమాక్స్ చాలా సింపుల్ గానే సరిపెట్టారని చెప్పాలి. కొంతమందికి అది సహజంగా అనిపిస్తే, మరికొందరికి అసంతృప్తిని కలిగించే అవకాశం ఉంది.

సురేఖ వాణి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్ ప్రైవేట్ కంటెంట్ వైరల్ కావడంతో నటి ఆగ్రహం!




ప్రముఖ తెలుగు నటి సురేఖ వాణి సోషల్ మీడియా ఖాతా హ్యాకింగ్‌కు గురైంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌ను హ్యాక్ చేసిన కొందరు దుండగులు, ఆమెకు సంబం ధించిన వ్యక్తిగత కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ చేయడంతో ఈ విషయం కలకలం రేపింది. ఈ అనూహ్య పరిణామంపై సురేఖ వాణి తీవ్రంగా స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. తన సోషల్ మీడియా ఖాతా హ్యాక్ అయిందని, దీన్ని ఆసరాగా చేసు కుని కొందరు తన ప్రైవేట్ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తు న్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వ్యూస్, లైక్స్ కోసం బాధ్యతా రహితంగా ప్రవర్తిం చవద్దని మీడియా సంస్థలకు, యూట్యూబ్ ఛానెళ్లకు, మీమ్ పేజీలకు ఆమె సూచించారు. తన వ్యక్తిగత కంటెంట్‌ను షేర్ చేయడం లేదా రీపోస్ట్ చేయడం వెంటనే ఆపేయాలని స్పష్టం చేశారు. ఇది తన వ్యక్తిగత గౌరవానికి సంబం ధించిన సున్నితమైన విషయమని, దీన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని సురేఖ వాణి స్పష్టం చేశారు. తన హెచ్చరికలను బేఖాతరు చేసి ఎవరై నా ప్రైవేట్ కంటెంట్‌ను ప్రచారం చేస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు సదరు కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని, తన ప్రైవసీని గౌరవించాలని ఆమె అందరికీ విజ్ఞప్తి చేశారు.



'రామాయణం'లో లక్ష్మణుడి పాత్ర.. లుక్ టెస్ట్ వరకు వెళ్లి ఛాన్స్ మిస్సయ్యా: నటుడు కరణ్ జోత్వానీ

ప్రముఖ దర్శకుడు నితేశ్ తివారీ 'రామాయణం' సినిమాలో లక్ష్మణుడి పాత్ర కోసం తాను ఆడిషన్ ఇచ్చానని, తుది దశ వరకు వెళ్లానని ప్రముఖ టీవీ నటుడు కరణ్ జోత్వానీ తాజాగా వెల్లడించాడు. 'బెబాకీ' సీరియల్‌తో గుర్తింపు పొందిన ఆయన, ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నాడు. 2022 అక్టోబర్‌లో 'రామాయణం' చిత్ర సెట్‌లో లక్ష్మణుడి పాత్ర కోసం తాను కాస్ట్యూమ్ ట్రయల్ కూడా పూర్తి చేశానని కరణ్ తెలిపాడు. ఆనాటి లుక్ టెస్ట్ ఫొటోను షేర్ చేస్తూ, ఆ అనుభవం తనకో అద్భుత ప్రపంచాన్ని పరిచయం చేసిందని పేర్కొన్నాడు. ఆడిషన్ ప్రక్రియ ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగిందని, ఫలితంతో సంబంధం లేకుండా అంకితభావంతో పనిచేయాలనే నమ్మకాన్ని ఆ చర్చలు తనకు నేర్పాయని రాసుకొచ్చాడు. అయితే, ఈ పాత్ర తనకు దక్కనప్పటికీ, లక్ష్మణుడిగా నటించిన రవి దూబేపై కరణ్ ప్రశంసలు కురిపించాడు. "లక్ష్మణుడి పాత్రకు రవి ప్రాణం పోసిన తీరు అద్భుతమని వింటున్నాను. టీవీ రోజుల్లో నుంచే అయనంటే నాకు ఎంతో అభిమానం" అని పేర్కొన్నాడు. ఈ చిత్రంలో రాముడి పాత్ర పోషిస్తున్న రణ్‌బీర్ కపూర్ తన ఫేవరెట్ నటుడని చెబుతూ, దర్శకుడు నితేశ్ తివారీతో పాటు మొత్తం చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపాడు. 'రామాయణం: పార్ట్ 1' ఈనెల 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఈ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:- APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com